# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 20 ఏప్రిల్ 2026 | సంపుటి: 22 | సంచిక: 202 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### నగర వాసుల మనసులూ గెలుచుకునేందుకు

## 'చెన్నై సూపర్-6'

### డీఎంకే ప్రత్యేక మేనిఫెస్టో



అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లపై హామీల వర్షం కురిపించిన అధికార డీఎంకే పార్టీ.. తాజాగా చెన్నై వాసుల మనసులూ గెలుచుకునేందుకు ప్రత్యేక మేనిఫెస్టోను ప్రకటించింది. 'చెన్నై సూపర్-6' పేరిట నగర ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలు తీసుకొచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఆదివారం ఆవిష్కరించారు. నగర వాసుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. – చెన్నై (నినాదం)

2

## నేడు సీఎం రేవంత్

# కాళేశ్వరం పర్యటన

### మేడిగడ్డ బారేజీ పరిశీలన

- అనంతరం బారేజీ వద్ద అధికారులతో సమీక్ష
- కాటారం మండలం నస్తూర్ పల్లిలో బహిరంగ సభ
- రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.. పరిశీలించిన మంత్రులు



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్లో సోమవారం పర్యటించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన మేడిగడ్డ బారేజీని సీఎం సందర్శించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మేడిగడ్డ బారేజీ స్థితిగతులు, ఇతరాత్ర అంశాలపై సీఎం అధికారులతో సమీక్షించనున్నారు. ప్రాజెక్ట్ నిర్వహణ లోటు పాట్లు, మరమ్మత్తుల విషయమై సీఎం అధికారులతో క్షుణ్ణంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిసింది.

**నస్తూర్ పల్లిలో భారీ బహిరంగ సభ...**

సీఎం మేడిగడ్డ సందర్శన అనంతరం కాటారం మండలం నస్తూర్ పల్లిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొననున్నారు. రెండో విడత రైతు భరోసాకు ...మిగతా 2లో



### తమిళనాడులో

## పెను విషాదం

### బాణసంచా పరిశ్రమలో పేలుడు 17 మంది మృతి

- తమిళనాడు విరుధునగర్‌లో భారీ పేలుడు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన
- దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం స్టాలిన్
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం

2

తమిళనాడులో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విరుధునగర్ జిల్లా, కట్టనార్‌పట్టిలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో ఆదివారం భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 17 మంది కార్మికులు మరణించినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. అయితే, విస్ఫోటనానికి దారితీసిన కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.

- చెన్నై, ఏప్రిల్ 19 (నినాదం)



2

### విద్యాసంస్థల్లో

## డ్రగ్స్ నియంత్రణ

డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్

## గవర్నర్‌తో సీఎం కీలక భేటీ

### కోదండరాం, అజారుద్దీన్ అంశంలో గవర్నర్ నిర్ణయంపై ఉత్కంఠ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ఆదివారం ఉదయం లోక్ భవన్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఫైల్ గురించి చర్చించినట్లు సమాచారం. రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. చట్టసభ సభ్యుడు కాని వ్యక్తి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే ఆరు నెలల లోపు అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ నెల 30వ తేదీతో ఆరు నెలల గడువు ముగియనుంది.

- హైదరాబాద్, ఏప్రిల్ 19 (నినాదం)

### శ్రీ విజ్ఞాన్ పాఠశాల నిర్లక్ష్యానికి

## నిండు ప్రాణం బలి!

నిబంధనలకు విరుద్ధంగా తరగతుల నిర్వహణ

జూనియర్ పది విద్యార్థులకు సాయంత్రం వరకు స్పెషల్ క్లాసులు

విద్యార్థుల భద్రత విషయంలో పూర్తిగా విఫలం

5

## ట్రంప్‌కు హౌతీల వార్నింగ్

బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసేస్తామని ప్రకటన

2

### తెలంగాణ ప్రజల ఆకాంక్షను

## నీరుగార్చిన బీఆర్ఎస్

### తరతరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్

రైతు సంక్షేమానికి లక్షా పదివేల కోట్లు వెచ్చించిన ఘనత కాంగ్రెస్‌దే

రైతు భరోసా కింద రూ.5563 కోట్లు విడుదల చేయనున్న సీఎం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నీళ్లు, నిధులు, నియామకాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి ప్రజల ఆకాంక్షను నీరుగార్చిందని ...మిగతా 2లో



### భవన నిర్మాణ రంగ

## కార్మికులకు శుభవార్త

### త్వరలోనే పెన్షన్లు మంజూరు

ఇందిరమ్మ ఇళ్లు, ప్రమాద బీమా..

మంత్రి వివేక్ కీలక ప్రకటన

2

## పవన్ త్వరగా కోలుకోవాలి

### ప్రధాని మోడీ



- శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్‌కు మోడీ ఫోన్
- ప్రధాని శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేసిన జనసేనాని

### ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని

## తిప్పికొట్టాలి

ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

ప్రజలకు వాస్తవాలు చేరవేయండి: సీఎం చంద్రబాబు



రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

-అమరావతి, ఏప్రిల్ 19 (నినాదం)

2

### టీఎంసీ సిండికేట్ ఆటలు

## ఇక సాగవు

గుండాలు పది రోజుల్లో లొంగిపోవాలి

అవినీతిపరులు, గుండాలపై ఉక్కుపాదం

ప్రధాని మోదీ హెచ్చరిక

### హైదరాబాదులో

## వడగళ్ల వాన బీభత్సం



2

- గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ




# నేడు సీఎం రేవంత్ కాళేశ్వరం పర్యటన



**మొదటి పేజీ తరువాయి**

సంబంధించిన నిధులను సీఎం సభ ద్వారా విడుదల చేయనున్నారు. రైతు భరోసా నిధులకు నస్తూర్ పల్లి సభ వేదిక కానుడటంతో ప్రత్యేకత సంతరించుకుంది. మారుమూల మండలం నుండి సీఎం నిధులు విడుదల చేయనుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి నస్తూర్ పల్లి వైపే మల్లుతుంది. అంతే కాకుండా మొదటి సారి సీఎం కాటారం సభలో పాల్గొంటుండటంతో అభివృద్ధి వరాలు కురిపిస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వంలో ఈ ప్రాంత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహారిస్తుండటంతో ముఖ్యమంత్రి తప్పకుండ మంథని ప్రాంత అభివృద్ధి కోసం హామీలు ఇచ్చితీరుతారని ఆశభావాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఐదు గంటల పాటు ముఖ్యమంత్రి పర్యటన

### వివరాలు వెల్లడించిన అధికారులు

**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 19(నినాదం):**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించ నున్నారు. పర్యటన వివరాలను ఉన్నతాధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 1.45 గంటలకు నివాసం నుంచి బయలుదేరి 2.00 గంటలకు బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా 3.00 గంటలకు కాళేశ్వరం ఆలయానికి చేరుకుంటారు. 3.05 నుండి 3.25 గంటల మధ్య శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసి, ఆలయంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. 3.30 గంటలకు కాళేశ్వరం నుంచి బయలుదేరి 3.45 గంటలకు మహాదేవపూర్ మండలం మేడిగడ్డకు చేరుకుంటారు. అక్కడ 3.45 నుండి 4.30 గంటల వరకు మేడిగడ్డ బ్యారేజ్ ప్రాంతాన్ని పరిశీలిస్తారు. సాయంత్రం 4.35 నుండి 5.30 గంటల వరకు అంబట్‌పల్లి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 5.35 నుండి 6.00 గంటల వరకు మీడియా సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 6.00 గంటలకు మేడిగడ్డ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 6.30 గంటలకు కాటారం మండలం నస్తూరపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ 6.30 నుండి 7.45 గంటల వరకు రైతు భరోసా పథకం రెండో విడత నిధులను విడుదల చేస్తారు. అనంతరం రాత్రి 7.45 గంటలకు నస్తూరపల్లి నుంచి బయలుదేరి రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకుంటారు.

## గవర్నర్‌తో సీఎం కీలక భేటీ

అంటే మరో పది రోజుల్లోపు ఆయన ఎమ్మెల్సీగా నియమితులు కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం పంపిన ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంతో పాటు అజారుద్దీన్ పేరు ఉన్నప్పటికీ.. గవర్నర్ ఆ ఫైల్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోకపోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఈ నెల 30 లోపు గవర్నర్ ఆమోద ముద్ర వేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయితేనే అజారుద్దీన్ మంత్రిగా కొనసాగే అవకాశం ఉంటుంది. పది రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో ఈ లోపు సాంకేతిక ఇబ్బందులను తొలగించి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం గవర్నర్‌ను కోరినట్లు తెలుస్తోంది. గవర్నర్ సానుకూలంగా స్పందిస్తేనే అజారుద్దీన్ పదవి సురక్షితంగా ఉంటుంది, లేనిపక్షంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ ఓడిపోయారు. అయితే ఆ తర్వాత 2025లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటంతో పాటు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గణనీయంగా ఉన్న ముస్లిం మైనారిటీ ఓటర్లను ఆకర్షించడానికి, పార్టీ పట్టును బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేశారు. అయితే ఆ ఫైల్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో భేటీ కావటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పవన్ త్వరగా కోలుకోవాలి

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అనారోగ్యం కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

"పవన్ కల్యాణ్ గారితో మాట్లాడాను. ఆయన చాలా ధైర్యవంతుడు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రధాని చూపిన ఆప్యాయతకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. మోదీ ఆశీస్సులు, ప్రోత్సాహం తనకు గొప్ప బలాన్ని ఇస్తాయని ఆయన బదులిచ్చారు.

ఈ మేరకు పవన్ స్పందిస్తూ.. "గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి ధన్యవాదాలు. సర్జరీ అనంతరం నా ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి సమయం కేటాయించి మాట్లాడినందుకు కృతజ్ఞతలు. నా ఆరోగ్యం పట్ల మీ ఆందోళన, నేను త్వరగా కోలుకోవాలని మీరు తెలిపిన శుభాకాంక్షలు నాకు గొప్ప బలాన్ని ఇస్తున్నాయి. మీ మార్గదర్శకత్వం, మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**పవన్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన చిరంజీవి.. ఆందోళన వద్దు..**

తన సోదరుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రముఖ నటుడు చిరంజీవి అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. ''కల్యాణ్ బాబుకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం పవన్ ఆరోగ్యం నిలకడగానే ఉంది. బాగా కోలుకుంటున్నాడు. తను సాధారణ స్థితికి వచ్చేందుకు వారం సమయం పడుతుందని వైద్యులు చెప్పారు. పవన్ కోలుకోవాలని ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు'' చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు, అల్లు అర్జున్, ఎన్టీఆర్ తదితర సినీ ప్రముఖులు పవన్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.



## టీఎంసీ సిండికేట్ ఆటలు ఇక సాగవు

**కోల్‌కతా, ఏప్రిల్ 19 (నినాదం):**

బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై ప్రధాని మోదీ విరుచుకపడ్డారు. బెంగాల్‌లో అశాంతి సృష్టిస్తున్న టీఎంసీ గుండాలను ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బెంగాల్‌లోని బిష్ణుపూర్‌లో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మే నాలుగు తర్వాత అవినీతిపరులు, గుండాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. కనుక టీఎంసీ గుండాలు పది రోజుల్లోపు తమంతట తామే పోలీసుల ఎదుట లొంగిపోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయన్నారు. బిష్ణుపూర్ మాఫియా, టీఎంసీ సిండికేట్ ఆటలు ఇకసాగవన్నారు. గత 15 ఏళ్లుగా పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ ఏవిధమైన అభివృద్ధి చేసిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. టీఎంసీ విధానాలతో బెంగాల్ గుర్తింపు ప్రమాదకరంగా మారిందన్నారు. బెంగాల్ బ్రాండ్‌ను బీజేపీ కాపాడుతుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.అయితే అంతకుముందు లోక్‌సభలో లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయని పేర్కొన్నారు. దీనికి తగిన పర్యవసానాలను విపక్షాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని దేశ మహిళలకు ప్రతిపక్షాలు సమాధానం చెప్పుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు దేశ మహిళలను మోసం చేశాయని ఈ సందేశాన్ని దేశంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి గ్రామానికి చేరవేయాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచించినట్లు తెలుస్తోంది.

**దుకాణదారుడితో మోదీ సరదా సంభాషణ!**

పశ్చిమబెంగాల్ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో నాలుగు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ఝార్గ్రామ్‌లో సాయంత్రం వేళ కాసేపు విరామం తీసుకున్నారు. రోడ్డు పక్కన ఉన్న ఒక దుకాణం వద్ద ఆగి 'ఝాల్ మురీ' (మరమరాలతో చేసే స్నాక్) ఆరగించారు. ఝార్గ్రామ్‌లో భారీ బహిరంగ సభనుద్దేశించి ప్రసంగించిన తర్వాత హెలిప్యాడ్‌కు వెళ్లే దారిలో ఆగి ఈ బెంగాలీ స్ట్రీట్ ఫుడ్‌ను ఆస్వాదించారు. ఝాల్‌మురీకి స్వయంగా డబ్బులు చెల్లించారు. దుకాణదారుడు 'మీరు ఉల్లిపాయలు తింటారా?' అని అడగ్గా.. 'హా తింటాను, బుర్ర మాత్రం తినను' అంటూ మోదీ నవ్వులు పూయించారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షను నీరుగార్చిన బీఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం కాటా రం మండలం నస్తురుపల్లి గ్రామంలో సోమవారం జరగనున్న రైతు భరోసా నిధుల విడుదల బహిరంగ సభను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి భారత దేశంలో లక్షా 10 వేల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్ర మని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తరతరాలకు ఉపయోగపడేలా నివేదికల ఆధారంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం అభివృద్ధికి 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటలకు అనుగుణంగా ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు దఫాలుగా 12,000 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తదుపరి 73 లక్షల మంది రైతులకు కోటి 15 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు మంత్రి



తెలిపారు. రైతుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 5563 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతాంగ సోదరులకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారం మండలం నస్తురుపల్లి నుండి నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు, రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాళ్లుకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేసేందుకు ముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సోమవారం కాళేశ్వరం సందర్శించి స్వామిని దర్శించుకుంటారని, కాళేశ్వరం అభివృద్ధికి సంబంధించిన 200 కోట్ల రూపాయలతో చేపట్టిన మాస్టర్ ప్రణాళిక కార్యక్రమానికి భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ తదుపరి, మేడిగడ్డ సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, సహచర మంత్రులు పాల్గొననున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నాణ్యతలేని బ్యారేజీ నిర్మాణం వల్ల వినియోగించేందుకు వీలుపడకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి అధికారులు పుణే పులతో ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్టును వినియోగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. గత.ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడానికి ప్రాధాన్యత ఇచ్చారు కానీ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన తెలిపారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జలవనరుల సంగం నివేదపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల సొమ్మును సద్వినియోగం చేసి ప్రాజెక్టు ఉపయోగపడాలన్న ఆలోచనతో ఉన్నామని తెలిపారు. సీఎం ఈ ప్రాంతానికి రావడం, రైతు భరోసా నిధులు చేయడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యకమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

### ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: సీఎం

### పారదర్శకంగా ఉన్నాం.. ప్రజలకు వాస్తవాలు చేరవేయండి: సీఎం చంద్రబాబు

### పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

**అమరావతి, ఏప్రిల్ 19 (నినాదం)**

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు.

రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా




సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

"ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు.

పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

## ట్రంప్‌కు హౌతీల వార్నింగ్

అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి తమపై చేస్తున్న దాడులకు ప్రతీకారంగా ప్రపంచ చమురు రవాణాకు కీలకంగా ఉన్న హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసి వేయడంతో.. ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, ముడి చమురు రవాణా కొరత ఏర్పడటం ఇప్పుడు అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణ నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్.. అమెరికా తీరుతో మళ్లీ మూసివేసినట్లు తెలిపింది. దీంతో మరోసారి ప్రపంచ దేశాల్లో చమురు సంక్షోభ భయాలు నెలకొన్నాయి.

హర్మూజ్ జలసంధి మూసివేతతో ఇప్పటికే తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్న వేళ.. తాజాగా మరో జలసంధికి ప్రమాదం ఏర్పడింది. ట్రంప్ దూకుడు విధానాలు తగ్గించుకోకపోతే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తామని హౌతీలు ప్రకటించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యెమన్, జిబౌటి మధ్య ఉన్న బాబ్ అల్ మాండెబ్ జలసంధి.. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తుంది. ఇది సూయజ్ కెనాల్‌కు వెళ్లే మార్గంలో ఉన్న మరో జలసంధి కావడం గమనార్హం. ప్రపంచ శాంతికి భంగం కలిగించే చర్యలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొనసాగిస్తే తాము బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేస్తా




మని తాజాగా యెమెన్‌లోని హూతీలు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇక ఈ బాబ్ అల్ మాండెబ్ జలసంధిని.. తాము ఒక్కసారి మూసివేస్తే.. తిరిగి దాన్ని ఓపెన్ చేయించడం ప్రపంచంలోని ఏ ఒక్కరికీ సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే హౌతీ ప్రభుత్వ విదేశాంగశాఖ ఉప మంత్రి హుస్సేన్ ప్రకటించారు.

ప్రపంచ శాంతిని చెడగొట్టి ఉద్రిక్తతలు పెంచే అన్ని చర్యలను తక్షణమే డొనాల్డ్ ట్రంప్ ఆపాలని హౌతీలు వార్నింగ్ ఇచ్చారు. ప్రస్తుతం అమెరికా చేస్తున్న విధ్వంసం నుంచి వెనక్కి వెళ్లాలని ఈ యుద్ధంపై అమెరికాకు సహకరిస్తున్న దేశాలకు కూడా హౌతీలు హెచ్చరికలు చేశారు. అలా చేయడమే అందరికీ మంచిదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్‌తో లెబనాన్ చేసుకున్న ఏకపక్ష కాల్పుల విరమణ ఒప్పందం తీవ్ర అవమానకరమని హెజ్‌బొల్లా సెక్రటరీ జనరల్ నయీమ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఈ కాల్పుల విరమణకు హెజ్‌బొల్లా కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. గతంలోనూ 2024లో ఇజ్రాయెల్‌ను నమ్మి కాల్పుల విరమణ ఒప్పందం అమలు చేసుకోగా.. సామాన్య ప్రజలపై భారీగా దాడులు చేసినట్లు గుర్తు చేశారు. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానించే ఈ బాబ్ అల్ మాండెబ్ జలసంధి.. గల్ఫ్ ఆఫ్ ఎడెన్, ఎర్ర సముద్రంకు మధ్య ఒక ద్వారంలా ఉంటుంది. 30 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉండే ఈ బాబ్ అల్ మాండెబ్ జలసంధి.. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకలకు చాలా కీలక మార్గంగా నిలుస్తోంది. ఈ మార్గంలో ప్రతీ రోజు 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతూ ఉంటుంది. అదే సమయంలో అంతర్జాతీయంగా జరిగే వాణిజ్యంలో 10 నుంచి 12 శాతం ఈ జలసంధి గుండానే పయనిస్తుండటం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్ల మధ్య ఎల్ఎన్‌జీ, తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు రవాణాకు కీలకంగా ఉంది. ప్రతీ సంవత్సరం రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు ఈ బాబ్ అల్ మాండెబ్ జలసంధి గుండానే రవాణా అవుతున్నాయి.



## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నినాదం):**

తెలంగాణలో విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు.

ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది.

ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## తమిళనాడులో పెను విషాదం

ఈ దుర్ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. "కట్టనార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీలో జరిగిన విస్ఫోటనంలో పలువురు మరణించారన్న వార్త తీవ్ర వేదనకు గురిచేసింది" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను సీఎం స్టాలిన్ ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాదులో వడగళ్ల వాన బీభత్సం

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నినాదం):**

హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

### నగర వాసుల మనసులూ గెలుచుకునేందుకు

## 'చెన్నై సూపర్-6'

చెన్నై సూపర్-6లో ఆరు అంశాలను డీఎంకే ప్రస్తావించింది. నగరంలో సౌకర్యాలు మెరుగు పరచడం, వెయ్యి మినీ బస్సులు, ఏఐ సాయంతో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయం తగ్గించడం వంటివి ఇందులో ఉన్నాయి. నీటి కాలువలు, కీలక రహదారి ప్రాజెక్టులు పూర్తి చేయడం, రహదారుల వెంబడి చెట్ల పెంపకం, ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన వంటి హామీలు ఇచ్చింది. మెట్రో రైలు విస్తరణ, వీధి కుక్కల నియంత్రణ, వెటర్నరీ డాక్టర్ల సంఖ్యను మూడింతలు చేయడం, క్షేత్రస్థాయి సిబ్బంది పెంచడం వంటివీ జోడించింది. యువతను ఆకట్టుకోవడానికి రూ.10వేల కోట్ల టెక్నాలజీ హబ్ ఏర్పాటు వంటి హామీలు గుప్పించింది. తమిళనాడులో ఎన్నికలు ఒక ఎత్తైతే రాజధాని చెన్నైలో పోరు మరో ఎత్తు. ఇక్కడ పట్టు సాధిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సులువని రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. అందుకే అన్ని పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకురావడం గమనార్హం. గ్రేటర్ చెన్నై పరిధిలోని 22 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో డీఎంకే ఏకంగా 20 స్థానాల్లో పోటీ చేస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మరో ముగ్గురు ఇందులో ఉన్నారు. ఎన్డీయేలో అన్నాడీఎంకే 18 చోట్ల బరిలోకి దిగగా.. టీవీకే అధినేత విజయ్ ఇక్కడ పోటీ చేస్తుండటంతో పాటు పలుచోట్ల అభ్యర్థులను బరిలో ఉంచింది. ఏప్రిల్ 23న తమిళనాట ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## భవన నిర్మాణ రంగ కార్మికులకు పెన్షన్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నినాదం):**



భవన నిర్మాణ రంగ కార్మికులకు మంత్రి వివేక్ శుభవార్త చెప్పారు. వారిని ఆదుకునేందుకు త్వరలోనే పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. అందుకోసం తగిన చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. త్వరలోనే లేబర్ బోర్డు ఏర్పాటు చేసి.. అన్ని రంగాల కార్మికులకు లేబర్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ప్రమాద బీమా అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. అందుకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం భవన నిర్మాణ రంగం సహా అన్ని రంగాల కార్మికులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివేక్ తెలిపారు. మరీ ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని.. త్వరలోనే చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో తెలంగాణలోని ప్రతి జిల్లాకు భవన నిర్మాణ కార్మికుల కోసం ఒక సంఘం భవనాన్ని కూడా నిర్మాణం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తున్నట్లు మంత్రి వివేక్ వెల్లడించారు. త్వరలోనే లేబర్ బోర్డు ఏర్పాటు చేసి.. రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులకు లేబర్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు.. పెన్షన్లతోపాటు ప్రమాద బీమాను కూడా అందించేందుకు కావాల్సిన కార్యాచరణను త్వరలోనే రెడీ చేస్తామని మంత్రి వివేక్ భరోసా కల్పించారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR**
**O.S. No. 285 OF 2026**

**Between:**
1.V. Padmaja, W/o. Late. V. Madhusudhan Reddy, Aged about: 54 Years, Occ: Housewife,
2. Siddhanth Reddy Vanga, S/O. Late. V. .Madhusudhan Reddy, Aged about: 31 Years, Occupation: Business,
3.Vanga Snigdha Reddy, D/O. Late. V. Madhusudhan Reddy, Aged about: 30 Years, Occupation: Doctor,
The Plaintiffs 1 to 3 R/o. H.No. 8-1-67, Old Village Karmanghat, Saroor Nagar Mandal Ranga Reddy District, Telangana State-500 079. ....**PLAINTIFFS**

**AND**

The Tahsildar, Saroor Nagar Mandal, Reddy District & another ...**DEFENDANTS**

To
All Concerned

That the plaintiff No. 1 is the wife and the plaintiffs 2 and 3 herein are the son and daughter of the deceased Vanga Madhusudhan Reddy who died on 24-1-2026. The present suit was filed against the defendants for declaration to declare the plaintiffs are the legal heirs of the deceased Vanga Madhusudhan Reddy who died on **24-1-2026** and the present suit is posted on **13-5-2026** for appearance of the defendants.

Therefore in this regard if any person or persons having any objection shall appear before the said Court on **13-5-2026 at 10:30 AM** either personally or through an Advocate, otherwise, the matter will be decided exparte.

**BY ORDER OF THE COURT**
**M/s G. Sudhakar Reddy**, Advocates
Plot No. 131, Sai Ram Nagar Colony, Champapet, Hyderabad-500 079,
Ph. 9848470673.
Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT. AT: SECUNDERABAD**
**O.S.No. 234 OF 2026**

**Between:**
1. Chutke Prem Kumar Jyothi, W/o Late Chutke Moti Prem Kumar, A/a:59 years, Occ: House wife
2. Chutke Prem Kumar Rajath, S/O Late. Chutke Moti Prem Kumar, A/a:36 years, Occ: Private Employee.
3. Chutke Prem Kumar Divya Rani, D/o Late Chutke Moti Prem Kumar, A/a:27 years, Occ: Private Employee

All plaintiffs Residing in R/at, 290 Lal bazaar opp to Mahankali Temple Lal Bazar Trimulgherry, Trimulgherry Secunderabad.500015 ... **Plaintiffs**

**AND**

1. The Tahsildhar office Tirumalgiri 2-23-50, Hasmathpet Rd 2., Secunderabad
2. All Concerned. ...**Defendants**

To,
**ALL CONCERNED**

Please take notice that the Plaintiff herein has filed the above Suit for declaration of Plaintiffs as legal heirs of late Chutke Moti Prem Kumar, who died intestate on **28-10-2025.** The above Said case is posted to **07.05.2026 at 10.30 am**. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF THE COURT)**
**Ch. VANDANA**, Advocate,
Off: Plot No. 4/9, Siva Arun Colony, West Marredpally, Secunderabad-26.

# నత్తనడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**పట్టించుకోని ప్రభుత్వం**
**మాజీ మంత్రి హరీష్‌రావు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 (నినాదం):** నత్త నడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవట్లేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల మున్సిపాలిటీలో గెలుపొందిన కౌన్సిలర్లను మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తో కలిసి సన్మానించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, రైతులు ఎదుర్కుంటున్న తీవ్రమైన సమస్యలపై ప్రభుత్వం ముద్దు నిద్రపోతుందని ఆయన అన్నారు.. రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో జాప్యం, ఎరువులు మరియు విత్తనాల అందుబాటులో సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధర దక్కకపోవడం, మరియు పెండింగ్‌లో ఉన్న రైతు సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రైతుల సంక్షేమం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ, ఈ మేరకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శాసనసభ వేదికగా మరియు బయట రైతుల పక్షాన బలమైన పోరాటం చేస్తామని, రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామని హరీష్ రావు గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,మట్టపల్లి సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య,అంగోతు హతిరాం నాయక్, ధనావత్ బాలాజీ నాయక్,పోకల రాజు, కుర్ర శ్రీను నాయక్,కట్టా మల్లేష్ గౌడ్,ఎండి.మాజీద్, వింజం శ్రీధర్, పి సి కె ప్రసాద్,మాలావాత్ రవీందర్ నాయక్,తుమ్మల ఫణి కుమార్, ఎండి.షోయబ్,ఎల్లుబెల్లి నాగరాజు, శ్రీకాంత్, భూక్య రాంబాబు,కందగట్ల అశోక్, రమావాత్ వినోద్ నాయక్, కొర్ర చిన్న నాయక్,బచు సాయన్న, రాజగోని గోపి, స్థానిక రైతు నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణకు సత్కారం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 19 (నినాదం):** నల్గొండ జిల్లా డీసీసీ కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ చిన్ననాటి స్నేహితులు, మున్సిపల్ చైర్మన్ సుధాబాలకృష్ణను మిర్యాలగూడలోని చింతపల్లిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు ప్రత్యేకమైన రోజు అని, నా భర్త స్నేహితులు ఆత్మీయంగా సత్కరించడం సంతోషం కలిగించే విషయ మన్నారు. 'స్నేహం' అనేది ఎంతో పవిత్రమైన బంధం. బాల్య స్నేహం అంటే అది కల్మషం లేని అనుబంధం. నా భర్తతో మీ అందరి స్నేహం ఎంత బలంగా ఉందో, ఈ రోజు మీరు చూపించిన ప్రేమ, ఆప్యాయత చూస్తే తెలుస్తోందన్నారు.మీరంతా ఒక కుటుంబ సభ్యురాలిగా భావించి, ఈ గౌరవం ఇవ్వడం నాకు మరింత ఆనందాన్ని కలిగించిందన్నారు. మీ ప్రోత్సాహం ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా నా బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉండాలని కోరుకుంటున్నానని చైర్పర్సన్ సుధా బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ లారీ యజమానుల సంఘం అధ్యక్షులుచాంద్ పాషా, సీనియర్ జర్నలిస్ట్ ఆజమ్ ఖాన్, షరీఫ్ భాయ్, బలరాం, రమేష్, ఏజాస్,బక్కయ్య మండేలా శ్రీను,పుప్పాల శ్రీను, మహేశ్, మస్తాన్, ఇక్బాల్, తస్లీమ్, ఖాసీం, వాసు (డాడ్), గోగినేని వెంకట్, సూర్య నారాయణ, జానీ పాషా. కె.ప్రభాకర్, కూనలకృష్ణ,మల్లి(మల్లికార్జున్ ) సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, ఏప్రిల్ 19 (నినాదం):** పట్టణంలోని 10వ వార్డులో ఆదివారం నిర్వహించిన పలు ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందిరమ్మ పథకం కింద కొత్తగా నిర్మించుకున్న గృహాలకు విచ్చేసిన చైర్మన్‌కు గృహస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్దిదారుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గృహస్తులు శేఖర్-భాగ్యలక్ష్మి దంపతులు, బత్తుల రాములమ్మ-రామచంద్రయ్య దంపతులు చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడు, షకీల్, రణధీర్ రెడ్డి, వినయ్, లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, టీ.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద

చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | అస్తి/ సెక్యూర్డ్ అస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): HL25SRC000114523 **1. శ్రీ/శ్రీమతి చిటికెన జగదీష్ కుమార్ 2. శ్రీ/శ్రీమతి వడ్లకొండ స్వాతి** **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఇం.నెం 5-8-87, గాంధీ నగర్, సిరిసిల్ల, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర, కరీంనగర్, తెలంగాణ - 505301 **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఇం.నెం.8-2-121/1 పాత ఇం.నెం.8-2-121 భాగం, ఇం.నెం. 8-2-121/1, గాంధీ నగర్, సిరిసిల్ల టౌన్ మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, గాంధీ నగర్, సిరిసిల్ల టౌన్ మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ, 505301 | Rs. 28,50,000/- | **15.04.2026 తేది: 13.04.2026** నాటికి రూ. **29,21,882/-** (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల ఎనభై రెండు మాత్రమే) | కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం & సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల ప్రాపర్ & టౌన్ గాంధీనగర్ లొకాలిటీ వద్దగల 1092 చ.అ.ల ప్లింత్ ఏరియా ఎఫ్/ఎఫ్ & 1092 చ.అ.ల ప్లింత్ ఏరియా జి/ఎఫ్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 176.44 చ.గ.లు, 147.33 చ.మీ.లకు సమానమైన మొత్తం విస్తీర్ణం, ఇం.నెం.8-2-121/1 గల ఆర్.సి.సి ఆఫీస్ భవనం, **సరిహద్దులు:** ఉత్తరం దక్షిణం తూర్పు పడమర 30'-0" వెడల్పు రోడ్డు, 30'-0" వెడల్పు రోడ్డు, కోడం గంగాధర్ యొక్క ఇంటి నెం.8-2-122, చిటికెన జగదీష్ కుమార్ యొక్క ఇల్లు మరియు ఖాళీ స్థలం. |
| 2 | రుణ ఖాతా నెం.(లు): HL23HBD000110733 **1. శ్రీ/శ్రీమతి. హారిక అక్కపెద్ది 2. శ్రీ/శ్రీమతి. అక్కపెద్ది సుధ 3. శ్రీ/శ్రీమతి. అక్కిపెద్ది రామ్మోహనరావు** **క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా:** ఫ్లాట్. నెం.303 జయ టవర్స్ రోడ్ నెం 3, సాయి బాబా టెంపుల్ అల్వాపురి, సాయి బాబా టెంపుల్ దగ్గర అల్వాపురి, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500035 **క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా:** ఫ్లాట్ నం. 26, ఐదవ అంతస్తు, ఇం.నెం. 13-134/5, ఫ్లాట్ నెం. 42 మరియు 43, భాగ్యనగర్ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి, "కీర్తి ప్లాజా", ఫారూఖ్‌నగర్ గ్రామం, ఫారూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, 509216 | Rs. 22,00,000/- | **15.04.2026 తేది: 13.04.2026** నాటికి రూ. **22,35,719/-** (రూపాయలు ఇరవై రెండు లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల పంతొమ్మిది మాత్రమే) | రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు ఫారూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద టి.ఎస్ రంగారెడ్డి జిల్లా, ఫారూఖ్‌నగర్ మండలం, షాద్‌నగర్ మున్సిపాలిటీ, ఫారూఖ్‌నగర్ (షాద్‌నగర్) గ్రామ శివారు భాగ్యనగర్ కాలనీ, "కీర్తి అపార్ట్‌మెంట్" వద్దగల సర్వే నెం.180/ఎ లో 1120.0 చ.అ.ల ఆర్‌సిసి నిర్మాణ ప్లింత్ ఏరియాతో 24.4 చ.గ.ల అవిభాజ్యవాటా ఫ్లాట్ నెం.26 (5వ అంతస్తు)పై ఫ్లాట్ నెం.42 మరియు 43 పై ఆర్‌సిసి నిర్మాణం గృహము బిల్డింగ్ నెం.13-134/5 యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం దక్షిణం తూర్పు పడమర - ఫ్లాట్ నెం. 23 ఖాళీ ప్రదేశం, కారిడార్, లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్ - ఖాళీ ప్రదేశం, దీనికి సాక్ష్యంగా, తనఖాదారులు పైన పేర్కొన్న తేదీ, నెల మరియు సంవత్సరమున తమ సంతకం చేసినారు. |
| 3 | రుణ ఖాతా నెం.(లు): LAP1HBD000197519 **1. శ్రీ/శ్రీమతి. ఎంగండ్ల ప్రవీణ్ కుమార్ 2. శ్రీ/శ్రీమతి. ఎనుగండుల మణెమ్మ** **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఇం.నెం.3-47/9/బి, గోకుల్ నగర్, మెదక్ రోడ్డు, నర్సాపూర్, అమ్మా హాస్పిటల్, మెదక్ తెలంగాణ 502313. **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఇం.నెం.3-47/9/బి, సర్వే నెం.734/2/బి2 మరియు 734/2/బి2/3, నర్సాపూర్ మున్సిపాలిటీ, ఎన్ఎ, నర్సాపూర్ గ్రామం, నర్సాపూర్, మండలం మెదక్ జిల్లా, తెలంగాణ 502313 | Rs. 20,00,000/- | **15.04.2026 తేది: 13.04.2026** నాటికి రూ. **21,02,129/-** (రూపాయలు ఇరవై ఒక్క లక్షల రెండు వేల నూట ఇరవై తొమ్మిది మాత్రమే) | మెదక్ జిల్లా, సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, నర్సాపూర్ ఎస్ఆర్ఓ పరిధిలో మెదక్ జిల్లా, నర్సాపూర్ మండలం, నర్సాపూర్ టౌన్ మరియు మున్సిపాలిటీ వద్ద గల 28 చ.గ.లు లేదా 23.52 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.734/2/ఎ2/3 గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** గొల్ల మల్లేష్ ఫ్లాట్, **దక్షిణం:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** కొనుగోలుదారుని ఫ్లాట్, **పడమర:** అమ్మకందారు ఫ్లాట్. **అస్తి షెడ్యూల్-2 :** మెదక్ జిల్లా, సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, నర్సాపూర్ ఎస్ఆర్ఓ పరిధిలో మెదక్ జిల్లా, నర్సాపూర్ మండలం, నర్సాపూర్ టౌన్ మరియు మున్సిపాలిటీ వద్ద గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ 1361.25 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 1361.25 చ.అ.లు మొత్తం 2722.5 చ.అ.లు ప్లింత్ ఏరియా కలిగి ఉండి 151.25 చ.గ.ల విస్తీర్ణం సర్వే నెం.734/2/ఎ2, పిటిఐఎన్ నెం.1225105320 స్థిరాస్తి ఇం.నెం.3-47/9/బి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** గొల్ల మల్లేష్ భూమి, **దక్షిణం:** 18' వెడల్పు రోడ్డు. **తూర్పు:** దాతు ఫ్లాట్, **పడమర:** కమ్మరి శ్రీప్రసాద్ ఫ్లాట్. |
| 4 | రుణ ఖాతా నెం.(లు): HL03HBD000053591 **1. శ్రీ/శ్రీమతి. బాగయ్య మధు 2. శ్రీ/శ్రీమతి. మధు సంగీత** **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఇం.నెం.1-3-183/40/21/50, ఫ్లాట్ నెం.303, బకారం, వీధి నెం. 5, వివేక్ అపార్ట్‌మెంట్, పండిట్ కాలనీ, ఎస్‌బిఐ బ్యాంక్ వెనుక, గాంధీ నగర్, సికింద్రాబాద్, తెలంగాణ - 500080. **క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా:** ఫ్లాట్ నెం.ఎ1 303, ఫ్లాట్ నెం.ఎ1 303, మూడవ అంతస్తు, వివేక్ అపార్ట్‌మెంట్స్‌లో ప్రత్యేక మున్సిపల్ నెం.1-3-183/40/21/50/303 కలిగి ఉండి, 906 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్; దీనితో పాటు, కొత్త మున్సిపల్ నెం.1-3-183 గల ఆవరణలో 480 చ.గ.లలో, 25 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటా కలిగి ఉండి. | Rs. 30,00,000/- | **15.04.2026 తేది: 13.04.2026** నాటికి రూ. **30,93,582/-** (రూపాయలు ముప్పై లక్షల తొంభై మూడు వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే) | టి.ఎస్. హైదరాబాద్, న్యూబాకారం వద్దగల ఎంసిహెచ్ నెం.1-3-183/40/21/50 గల ఆవరణలో 450 చ.గ.ల విస్తీర్ణం గల మొత్తం భూమిలో 25 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 906 చ.అ.ల విస్తీర్ణం వివేక్ అపార్ట్‌మెంట్స్ లోని మున్సిపల్ నెం.1-3-183/40/21/50/303 (పిటిఐఎన్ నెం.1090153457) గల 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.AI యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ బి, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఫ్లాట్ ఎ. "వివేక్ అపార్ట్‌మెంట్" యొక్క మొత్తం ఆవరణ. **సరిహద్దులు: ఉత్తరం:** 50'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం.1-3-183/40/21/49, **తూర్పు:** పొరుగువారి అస్తి, **పడమర:** ఇం.నెం.1-3-183/40/21/31. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను రికవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైనా సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ప్రదేశం : కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్, తెలంగాణ
తేది : 15.04.2026

## చాయ్ కేఫ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, ఏప్రిల్ 19 (నినాదం) :** పట్టణంలో యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ కేఫ్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా వ్యాపారాలు ప్రారంభించి యువత స్వయం శక్తితో ఎదగాలాని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, వినయ్, లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు కాడెద్దు మృతి



**వికారాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** పిడుగు పాటుకు ప్రతి ఏటా పశువులు బలవుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తున్న విస్మరించడం పరిపాటిగా మారింది అది మూగజీవులకు శాపంగా పరిణామిల్లుతోంది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం జిల్లాలో అక్కడక్కడ కురిసింది. ఈ నేపథ్యంలో మోమిన్ పేట మండలం మోరంగపల్లి లో చెట్టువద్ద బంధించి ఉన్న కాడెద్దు పిడుగు పాటుకు గురై ప్రాణాలు కోల్పోయింది. పిడుగులు చెట్లపై పడటం అనాదిగా చూస్తూనే ఉన్నారు. అయినా నిర్లక్ష్యంతో ఈ విషయాన్ని పట్టించుకోకుండా పశువులను సురక్షత ప్రదేశంలో ఉంచకపోవడంతో ఈలాంటి ప్రాణనష్టం జరుగుతోంది. సంబంధిత అధికారులు కూడా ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది.

## మహనీయుల పోరాట స్ఫూర్తిని..
# భావితరాలకు తెలపాలి

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర గోడపత్రిక ఆవిష్కరణ**



**చేవెళ్ళ ఏప్రిల్ 20 (నినాదం):** మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలిపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న మహనీయుల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక సమానత్వం, విద్య, న్యాయం కోసం మహనీయులు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహనీయులు చేసిన కృషిని కొనియాడారు. ఈనెల 30న జరిగే మహనీయుల జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, 14వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ నాగ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ మాచన్నల్లి రామస్వామి, ముకరం నర్సిములు, కోశాధికారి ఏర్పుల మల్లేష్, సంఘం సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, పి. శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- **శాసనసభ్యులు కాలే యాదయ్య**



**చేవెళ్ల ఏప్రిల్ 19 (నినాదం):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని శాసనసభ్యులు కాశ్రీవ యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన హీరో షోరూంను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడం అభివృద్ధికి సంకేతమని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్‌గా అవేజ్



**మెట్‌పల్లి, ఏప్రిల్ 19 (నినాదం):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల కోఆర్డినేటర్‌గా ఎండి. అవేజ్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఆదేశాలు జారీ చేశారు.ఈ నియామకం ద్వారా మండల, గ్రామ, పట్టణ, వార్డ్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎండి. అవేజ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ కార్యకర్తలతో సమన్వయం సాధించి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ప్రతి కార్యకర్తను చైతన్యపరచి పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తానని అవేజ్ స్పష్టం చేశారు.

## కరెంట్ షాక్‌తో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి



**కోహెడ, ఏప్రిల్ 19 (నినాదం) :** విధి నిర్వహణలో ఉండగా విద్యుత్ షాక్‌కు గురై అసిస్టెంట్ లైన్మన్ మృతి చెందిన ఘటన కోహెడ మండలంలోని నారాయణపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులకు పిటిషన్ అందజేశారు. అక్కన్నపేట మండలం కేశవనాయక్ తండాకు చెందిన బుక్య సురేష్ నాయక్ (39) కోహెడ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో అసిస్టెంట్ లైన్మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం గ్రామ శివారులోని ఓ రైతు వ్యవసాయ బావి వద్ద పోలిక్కి వైర్లు గుంజుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామ రైతులు తెలిపారు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీ రయ్యారు. మృతుడి భార్య జ్యోతి తన భర్త మరణంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరుతూ కోహెడ ఎస్సై అభిలాష్‌కు పిటిషన్ సమర్పించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ



**అల్వాల్, ఏప్రిల్ 19( నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోఏ ఆర్ ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోయి అప్పారావు 5 వ వర్ధంతి పురస్కరించుకొని సన్నిహిత బాయ్స్ కేరింగ్ సెంటర్ బొల్లారం లో పేద విద్యార్థులకు బుక్స్,పళ్ళు,స్నాక్స్ పంపిణీ చేయడం జరిగిందని ఏ ఆర్ ఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్, బీజేపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మవుదూరు మోయి సుజాత తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మా యొక్క సేవలు ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోయి ప్రదీప్, మర్పి ప్రసన్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యం



**జవహర్‌నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ లో వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ లో గౌరమ్మ భర్త పాండు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. ఈనెల 19న పాండు (66 )ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య గౌరమ్మ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యాభర్తల మధ్య ఘర్షణ.. భర్త అదృశ్యం



**జవహర్ నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా మనస్థాపం చెందిన భర్త ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం కాప్రా మండల పరిధి జమ్మిగడ్డలో రేవు భవాని భర్త రామస్వామి కూతురుతో కలిసి నివసిస్తున్నారు. ప్రేమ వివాహం చేసుకొని అన్యోన్యంగా సాగుతున్న దంపతుల మధ్య ఇటీవల గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 18వ తారీఖున భార్యాభర్తల మధ్య గొడవ చోటు చేసుకోగా మనస్తాపం చెందిన రామస్వామి( 26) బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య శివాని జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెబ్బేరు పోలీస్‌స్టేషన్ నూతన ఎసైగా వెంకటేష్ గౌడ్ బాధ్యతలు




**పెబ్బేరు, ఏప్రిల్ 19 (నినాదం):** పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేష్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. వెంకటేష్ గౌడ్ గతంలో నాగర్ కర్నూల్ జిల్లా లింగాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. పెబ్బేరులో విధులు నిర్వహిస్తున్న ఎస్సై యుగంధర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్, మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజల రక్షణ కోసం పనిచేసే సేవా సంస్థ అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తక్షణ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పెబ్బేరు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ తన ప్రధాన బాధ్యతగా భావిస్తూ, నేరాల నియంత్రణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. అలాగే ప్రజలతో సత్సంబంధాలు పెంపొందిస్తూ 'ఫ్రెండ్లీ పోలీసింగ్' ద్వారా అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేస్తానని చెప్పారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ టీమ్ మెరుపు దాడి

- **ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బస్వరాజ్ పల్లి గ్రామ శివార్లో అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలలో భాగంగా సోమవారం సాయంత్రం సీసీఎస్ పోలీసులు పేకాట నిర్వహిస్తున్న ప్రదేశంపై మెరుపు దాడి నిర్వహించి ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ.10,170 నగదు, 06 మొబైల్ ఫోన్లు, 04 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను స్వాధీనం చేసిన వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌కు అప్పగించారు. జిల్లాలో పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచి, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# బిట్టుపల్లిలో యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు

**పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు**

**అధికారుల తీరుపై అనుమానాలు**

**చర్యలు లేకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు: డివైఎఫ్ఐ**




**మంథని, ఏప్రిల్ 19 (నినాదం):** బిట్టుపల్లి, రచ్చపల్లి శివారుల్లో యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు సాగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ హెచ్చరించారు.

**వివరాలిలా ఉన్నాయి..**

మంథని మండలం అక్రమ మట్టి దందాకు అడ్డాగా మారిందని, అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తూ ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆరోపించారు. బిట్టుపల్లి, రచ్చపల్లి శివారుల్లో ఆదివారం యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు, అక్రమ రవాణా కొనసాగుతున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్ శాఖలు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూముల నుంచి ఎర్రమట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్నారని విమర్శించారు. గత రెండు వారాలుగా మంథనిలో ప్రతి ఆదివారం రూట్లు మార్చుకుంటూ మట్టి మాఫియా అక్రమ రవాణా సాగిస్తోందని, గత వారం గాడుదలగండి పరిసరాల్లో తవ్వకాలు జరిపిన వారు ఈ వారం బిట్టుపల్లి, రచ్చపల్లి వైపు మళ్లారని తెలిపారు. స్థానికంగా గృహ నిర్మాణాలు, ప్రభుత్వ పనుల పేరుతో వందలాది ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తూ ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1000 నుంచి రూ.1200 వరకు వసూలు చేస్తూ లక్షలు గడిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమ న్నారు. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే అక్రమ దందా నడుస్తున్నా అధికారులు స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకుని ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేయాలని, లేకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గొర్రెంకల సురేష్ హెచ్చరించారు.

# యువత స్వయం ఉపాధి దిశగా ప్రయత్నం చేయాలి







**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నినాదం):** యువత ప్రభుత్వ ఉద్యోగాల పైన ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా ప్రయత్నం చేయాల్సిన అవసరం సైతం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. ఆదివారం నిజాంపేటలో శ్రేష్ట గానుగ నూనె వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అటు ప్రభుత్వ రంగంలో గానీ, ఇటు ప్రైవేట్ రంగంలో గాని ఉద్యోగం చేయాలని ఆశపడుతున్నారు తప్ప, స్వయం ఉపాధి కేంద్రాలుగా వ్యాపారాన్ని చేపట్టడానికి ముందుకు రావడం లేదని, ప్రభుత్వం సైతం యువతకు ఎం ఎస్ ఎం ఇ ద్వారా రుణాలు అందించి ప్రోత్సహించాలని ఆయన కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు సైతం మారుతున్నాయని, ఇందుకోసం ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా ప్రధానంగా వంటనూనె విషయంలో పూర్వీకులు వాడిన గానుగ నూనె ఇప్పుడు తిరిగి వాడకంలోకి వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకులు పాపిరెడ్డి, సౌజన్యలతో పాటు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల పాలవుతున్న సొంతింటి కల

## వినియోగదారుల వేదనకు అంతే లేదు

**తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా**





**దుబ్బాక ఏప్రిల్ 19( నినాదం) :** సొంతింటి కలతో ముందుకు సాగుతున్న మధ్యతరగతి ప్రజలు, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల మోసపూరిత చర్యల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా విలేకరులతో మాట్లాడుతూ 2016లో ప్రారంభమైన ఫసిఫికా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ప్రస్తుతం ఫసిఫికా ఇండియా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ, మియాపూర్--బాచుపల్లి రోడ్డులో కోకాకోలా కూడలి వద్ద “ఆవాస్ ప్రాజెక్ట్” పేరుతో మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఇళ్లు అందిస్తామని ప్రచారం చేసింది.“36 నెలల్లో ఫ్లాట్ అందజేస్తాం” అని నమ్మించి, నెబ్యుల ఇన్‌ఫ్రాస్పేస్ మార్కెటింగ్ కంపెనీ ద్వారా నగరంలోని హోటళ్లలో సమావే శాలు నిర్వహించి, ఆకర్షణీయ మైన బ్రోచర్లు, తేలికైన వాయిదా పద్ధ తులు, సులభ బ్యాంకు లోన్లు వంటి వాగ్దా నాలతో వినియోగదారులను ఆకర్షించారు. అనంత రం, వినియోగదారుల నుంచి నెలవారీ వాయిదాల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ, వారి పేర్లపై బ్యాంకు లోన్లు తీసుకున్నప్పటికీ, ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయలేదు. మొదట రేరా అనుమతులు లేకుండా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, తర్వాత అనుమతులు పొందిన ప్పటికీ, “లేట్ పేమెంట్”, “టాక్స్”, “మెయింటెనెన్స్ చార్జీలు” పేరుతో వినియోగదారులపై అదనపు ఆర్థిక భారం మోపుతూ, భయభ్రాంతులకు గురి చేస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. 9 సంవత్సరాలు గడిచినా వినియోగదారులకు పూర్తి న్యాయం జరగలేదు. ఈ అంశంపై కొంతమంది బాధితులు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్యకు ఫిర్యాదు చేయగా, సంబంధిత కంపెనీ, ఎవీణారా, అధికారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు స్పందన లేదు. ఈ విషయమై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ పలుమార్లు కలుసుకొని సమస్య వివరించగా, ఆయన కూడా బిల్డర్‌ను సమస్యను త్వరగా పరిష్కరించమని కోరారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, నీటి సిపేజ్, నాసిరకం టైల్స్, సరైన ప్లాస్టరింగ్ లేకుండా ఇళు అప్పగించడం వంటి సమస్యలు వినియోగదారులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నాయి. అదనంగా, రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చెల్లించినప్పటికీ, రూ.10,000 అదనంగా చెల్లిస్తేనే డాక్యుమెంట్లు ఇస్తామని ఒత్తిడి చేయడం జరుగుతోంది. ఇకపోతే, నివాసం పొందకముందే విద్యుత్, ఇతర చార్జీలు, మెయింటెనెన్స్ ఫీజులు బలవం తంగా వసూలు చేయడం వంటి ఏకపక్ష నిర్ణయాలు తీసు కోవడం వల్ల వినియోగదారులు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి, బాధిత వినియో ఓగదారులకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య విజ్ఞప్తి చేస్తోంది.

# బాల్యానికి తిరుగు ప్రయాణం..

**‘గీతా ఆశ్రమ’ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఆటపాటలతో అలరించిన నాటి మిత్రులు..**

**గురువుల సమక్షంలో నెమరువేసుకున్న మధుర స్మృతులు**

**విద్యార్థుల ఉన్నతిని చూసి మురిసిపోయిన పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి**



**బెజ్జంకి, ఏప్రిల్ 19 (నినాదం):** ఒకప్పుడు అదే బడి.. ఒకే తరగతి గది.. కలిసి చదువుకున్న పుస్తకాలు.. పంచుకున్న క్యారేజీలు.. మైదానంలో ఆటలు, అల్లర్లు.. ఇవన్నీ గడిచిపోయిన బాల్యపు తీయని జ్ఞాపకాలు. రెండు దశాబ్దాల తర్వాత ఆనాటి మిత్రులంతా ఒక్కచోట చేరి ఆ మధుర స్మృతులను తిరిగి బతికించుకున్నారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని గీతా ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని కేడీసీసీ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ వేడుకల కోలాహలం అంబరాన్నంటింది. ఎప్పుడో పాఠశాల దశలో విడిపోయిన స్నేహితులు ఇన్నాళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, బడి రోజుల్లో చేసిన అల్లర్లను, పంచుకున్న స్నేహాన్ని నెమరు వేసుకున్నారు. వయసు పెరిగినా, జీవితంలో బాధ్యతలు మారినా తమ మధ్య స్నేహం మాత్రం చెక్కుచెదరలేదని నిరూపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పలు ఆటపాటలతో అందరినీ అలరించారు.

**గురువులకు ఘన సత్కారం..**

తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు మార్గనిర్దేశం చేసిన గురువులను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తమ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రదర్శించిన ప్రేమానురాగాలు అక్కడి వారిని భావోద్వేగానికి గురిచేశాయి.

**విద్యార్థుల ఎదుగుదలే మాకు గర్వకారణం**
**- సుదర్శన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్**

“మా పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, ఉన్నత స్థాయికి చేరుకోవడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. ఇరవై ఏళ్ల తర్వాత కూడా వారు చదువుకున్న బడిని, పాఠాలు చెప్పిన గురువులను గుర్తుంచుకొని ఇలా అందరూ ఒకచోట చేరడం చాలా ఆనందదాయకం. మీ మధ్య ఉన్న ఈ స్నేహబంధం కలకాలం ఇలాగే కొనసాగాలి. భవిష్యత్తులో మీరంతా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.’ ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డితో పాటు నాటి ఉపాధ్యాయులు శేషాచారి, మోహనరెడ్డి, కిరణ్, సురేష్, శ్రీధర్ శర్మ, ఆంజనేయులు, స్వామి, శ్రీనివాస్, వెంకటరాజం, సత్తర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనాలు చేసి, గ్రూప్ ఫోటోలు దిగి తీయని జ్ఞాపకాలతో వీడ్కోలు పలికారు.

# కొబ్బరికాయలు, పూజ సామాగ్రి దుకాణంను ప్రారంభించిన మైల జయరాం రెడ్డి





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 19 నినాదం :** మంగపేట మండలం మల్లూరు గ్రామంలో మారబోయిన గోవర్ధన్ గ్రామపంచాయతీలో నిర్వహించిన వేలంపాటలో కొబ్బరికాయల పాటను దక్కించుకున్నారు. బ్రహ్మోత్స వాలతో పాటు సంవత్సరం అంతా కొబ్బరికాయలు పూజ సామాగ్రిని అమ్ముకునే హక్కు పొందారు. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి ఆలయముకు వెళ్లే గ్రామంలోని ఆర్చి వద్ద కొబ్బరికాయల షాపు ఏర్పాటు చేసుకోగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వామివారి ఆశీస్సులతో షాపు వృద్ధిలోకి రావాలని అన్నారు. భక్తులకు నాణ్యమైన కొబ్బరికాయలు పూజ సామాగ్రి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచులు, యరంగారి మోహన్ రావు, దేగల ఆదినారాయణ మరియు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు గారు తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన లక్ష్మణరావు దొరగారు కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు గడ్డం చిరంజీవి గారు , పీసా మొగలైజర్ తాటి విజయ్ బాబు , కాంగ్రెస్ పార్టీ మాజీ మల్లూరు ఎంపీటీసీ మారబోయిన గోవర్ధన్ , కాకర్ల శీను గారు మరియు మల్లూరు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఏంపెల్లి శ్రీను గారు, గడ్డం శోభన్ , కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో వైభవంగా అక్షయ తృతీయ మహోత్సవం

**రాజ్యశ్యామల పీఠంలో లక్షకు పైగా శ్రీ సూక్త పారాయణాలు**



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం):** నిర్మల్ పట్టణంలోని రాజశ్యామల పీఠంలో అక్షయ తృతీయ మహోత్సవం మరియు 4వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో, శ్రీ శ్రీ శివరాజయోగి కృష్ణస్వామీజీ బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

**లక్ష పారాయణాలతో మారుమోగిన పీఠం:**

అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా లోక కల్యాణార్థం నిర్వహించిన మహాప్రాణవిద్య సహిత శ్రీ సూక్త మహాపారాయణ మహాయజ్ఞం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది భక్తులు ఒకే చోట చేరి ఏకకాలంలో లక్షకు పైగా శ్రీ సూక్త పారాయణాలు చేయడం విశేషం. మహాలక్ష్మీ కటాక్షం, ఐశ్వర్య సిద్ధికై భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ పారాయణంలో పాల్గొన్నారు.

**ఆధ్యాత్మిక చైతన్యం - ధ్యాన శిక్షణ:**

శ్రీ శ్రీ శివరాజయోగి గురువుగారి ప్రత్యక్ష పర్యవేక్షణలో భక్తులకు ‘మహాప్రాణవిద్య’ ధ్యాన శిక్షణను అందించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఒత్తిడి నుంచి ఉపశమనం మరియు ఆత్మీయ వికాసం ఎలా సాధ్యమవుతుందో గురువుగారు భక్తులకు వివరించారు. అనంతరం గోమయ దీపాలతో నిర్వహించిన శ్రీ లక్ష్మీ దీప మహాయజ్ఞం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**భక్తులకు ప్రసాద వితరణ:**

ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ యంత్రం లాకెట్, కుబేర కుంకుమ ప్రసాదం మరియు లక్ష్మీ గవ్వలను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మందికి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు వెల్లడించారు

# మానవత్వంతో కూడిన వైద్యమే లక్ష్యం

**ఏపీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నర్సింహులు :**

**జిల్లాకేంద్రంలో ఘనంగా ఫిజీషియన్ల రాష్ట్ర సదస్సు:**

**హాజరైన వివిధ జిల్లాల వైద్యులు**



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం):** సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా మానవత్వంతో కూడిన వైద్యాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశం అని అసోసియేషన్ ఫిజీయన్ ఆఫ్ ఇండియా(ఏపీఐ) జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ జీ. నరసింహులు అన్నారు.జిల్లా కేంద్రంలోని బాలాజీ బ్యాంకెట్ హాల్లో ఆదివారం ఏపీఐ తెలంగాణ చాప్టర్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ దామెర రాములు ఆధ్వర్యంలో ఫిజీషియన్ల(ఎండీ జనరల్ మెడిసిన్ స్పెషలిస్టుల) రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నరసింహులు పాత్రికేయులతో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొదటిసారిగా ఈ సభ నిర్మల్ లో నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆన్ లైన్ పై ఆధారపడి, సొంత వైద్యం చేసుకోవడం ప్రాణాలకే ముప్పు అని హెచ్చరించారు. వైద్య విద్యను అభ్యసించి, అనుభవంతో కూడిన చికిత్స అందించే వైద్యుల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాజారావు, రాష్ట్ర బాధ్యులు ప్రొఫెసర్ నావల్ చంద్ర, ప్రొఫెసర్ చందర్, ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు

**చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజేష్**





**ధర్మపురి ఏప్రిల్ 19 (నినాదం) :** ధర్మపురిలో గోదావరి నది పరిశుభ్రత, యాత్రికుల సౌకర్యాలు, ప్రజారోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గోదావరి నది తీరం వద్ద ఉన్న సంతోషిమాత ఘాట్, మంగళఘాట్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 6 గంటలకు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షత వహించగా,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న తదితరులు పాల్గొన్నారు. గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ఘాట్ ప్రాంతాలను శుభ్రపరచడం, భక్తులు సురక్షి తంగా స్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు చేయడం, యాత్రికులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం కార్యక్రమంలో భాగంగా చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు గోదావరి నదీ శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నది పవిత్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ధర్మపురికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, యాత్రికులు తరలివస్తుండటంతో వారి ఆరోగ్యం, పరిశుభ్రత, సౌకర్యాల పట్ల మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఘాట్ ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి గోదావరి జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆర్పీలు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోదావరి నది తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు భక్తులకు అవగాహన కల్పించారు. ధర్మపురి క్షేత్రానికి వచ్చే యాత్రికులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని చైర్మన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ , అధికారులు పేర్కొన్నారు. గోదావరి పరిరక్షణకు చేపడుతున్న ఈ కార్యక్రమాలు స్థానిక ప్రజల్లో, భక్తుల్లో ప్రశంసలు అందుకుంటున్నాయి.

## శ్రీ విజ్ఞాన్ పాఠశాల నిర్లక్ష్యానికి

# నిండు ప్రాణం బలి..

**నిబంధనలకు విరుద్ధంగా తరగతుల నిర్వహణ**

**జూనియర్ పది విద్యార్థులకు సాయంత్రం వరకు స్పెషల్ క్లాసులు..**

**విద్యార్థుల భద్రత విషయంలో పూర్తిగా విఫలం**

**చెరువులో మునిగి విద్యార్థి హర్షవర్ధన్ గల్లంతు**

**ఇంటికి రాకపోవడంతో పాఠశాలకు తల్లిదండ్రులు కాల్ చేసినా నో రెస్పాన్స్**

**పోలీసుల నుంచి ఫోన్ రావడంతో ఖంగుతిన్న తల్లిదండ్రులు**

**24 గంటల తర్వాత దొరికిన మృతదేహం.. పోస్టుమార్టంకు తరలింపు**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల19(నినాదం) :** శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ పది విద్యార్థులకు సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఈ విషాదానికి దారితీసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మార్కులు, ర్యాంకులే ప్రామాణికంగా పనిచేస్తున్న ఈ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై మరోమారు తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మృతుడు హర్షవర్ధన్ అనే విద్యార్థి, పాఠశాల సమీపంలోని రేగులగండి చెరువులో మునిగి గల్లంతు కాగా, 24 గంటల తర్వాత మృతదేహంగా బయటం డటం హృదయ విదారకంగా మారింది. ప్రయోజకుడిగా మారతాడనుకున్న తమ కుమారుడు పాఠశాల నిర్లక్ష్యం మూలంగా ప్రాణాలు పొగొట్టుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ నగర్‌కు చెందిన నక్కా వెంకటేశ్వర్లు సెంట్రింగ్ పనిచేసుకుంటూ తన ఇద్దరు కుమారులను మండలంలోని గట్టుమల్లారంలో గల శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో చదివిస్తున్నాడు. పెద్ద కుమారుడు ఇటీవల పది పరీక్షలు రాయగా, చిన్న కుమారుడు నక్కా హర్షవర్ధన్(14) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో సాయంత్రం వరకు జూనియర్ పది విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తుండడంతో రోజూ క్లాసులకు మ్యాజిక్‌లో వెళ్లి వస్తున్నాడు. కాగా, ఎండలు బాగా ఉన్నాయన్న కారణంతో క్లాసులు లేకపోవడంతో హర్షవర్ధన్, పీవీ కాలనీకి చెందిన శశిధర్, అశ్వాపురం మండలానికి చెందిన పేరూరి గిరిధర్‌తో కలిసి రేగులగండిలో ఉన్న చెరువులో ఈతకు వెళ్లారు. చెరువులో లోతు ఎక్కువగా ఉండడంతో హర్షవర్ధన్ మునిగిపోయాడు. వెంటనే ఇద్దరు స్నేహితులు వారి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కాగా రోజు లాగానే పాఠశాలకు వెళ్లిన కుమారుడు సాయంత్రం వరకు రాకపోవడంతో హర్షవర్ధన్ తల్లిదండ్రులు పాఠశాలకు పలు మార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. కొడుకు వస్తాడని ఎదురుచూస్తున్న తరుణంలో సాయంత్రం సుమారు 5:23 గంటలకు మణు గూరు పోలీస్ స్టేషన్ నుంచి హర్షవర్ధన్ చెరువులో మునిగిపోయాడని ఫోన్ రావడంతో ఖంగుతిన్నారు. కుమారుడి మృతిచెందిన వార్తతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

**యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమా..!?**

మణుగూరులో చోటు చేసుకున్న హృదయ విదారక ఘటనకు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి ఓ నిరుపేద ఆదివాసి కుటుంబం బలి అయ్యాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆదర్శనగర్‌కు చెందిన నక్కా వెంకటేశ్వర్లు కుమారుడు, 14 ఏళ్ల నక్కా హర్షవర్ధన్ చెరువులో మునిగి మృతి చెందాడు. జూనియర్ తరగతులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని చెప్పిన పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల భద్రత విషయంలో పూర్తిగా విఫలమైందని బాధితులు ఆరోపిస్తున్నారు. సమయం మించి విద్యార్థి ఇంటికి రాకపోయినా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడం, పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత ఆదివాసి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



# ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు

## జీవన్ రెడ్డి చేరికతో మారనున్న సమీకరణాలు..

## జన సమీకరణలో దిగ్గజాలు!.. సభలో కేసీఆర్ మాటల తూటాలు?

**తెలంగాణ రాజకీయ యవనికపై జగిత్యాల గడ్డ మరో చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతోంది. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మలుపులు చూసిన ఈ ప్రాంతం, ఇప్పుడు భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పునరుజ్జీవనానికి కేంద్రబిందువుగా మారుతోంది. ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభ కేవలం ఒక రాజకీయ ప్రదర్శన మాత్రమే కాదు, అది తెలంగాణ రాజకీయ గమనాన్ని మార్చగల ఒక వ్యూహాత్మక అస్త్రం.**

దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన తర్వాత, ఊహించని విధంగా అధికారాన్ని కోల్పోయిన అనంతరం గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు (కేసీఆర్) సుదీర్ఘ విరామం తర్వాత ప్రజల ముందుకు వస్తుండటం ఈ సభకు అత్యంత ప్రాధాన్యతను చేకూర్చింది. గత ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ శ్రేణుల్లో ఆవరించిన స్తబ్దతను వీడి, కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపడానికి, పోగొట్టుకున్న ప్రజా విశ్వాసాన్ని తిరిగి సంపాదించు కోవడానికి కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం దాగి ఉంది.

చారిత్రక విశ్లేషణను పరిశీలిస్తే, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎప్పుడూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది. 2001లో సిద్దిపేటలో పుట్టిన ఉద్యమం, కరీంనగర్ "సింహగర్జన"తోనే మలుపు తిరిగింది. ఇప్పుడు మళ్ళీ అదే పాత వైభవాన్ని, రాజకీయ ప్రాబల్యాన్ని చాటుకోవడానికి జగిత్యాలను ఎంచుకోవడం ద్వారా కేసీఆర్ తన రాజకీయ పునఃప్రారంభానికి సెంటిమెంట్‌ను, శక్తిని జోడిస్తున్నారు.

ఈ సభకు మరింత బలాన్ని, చర్చను చేకూరుస్తున్న ప్రధానాంశం కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి భారాసలో చేరబోతుండటం. కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో ప్రజాబలం ఉన్న శక్తిగా, మేధావిగా, నైతిక విలువలతో కూడిన నాయకుడిగా పేరున్న జీవన్ రెడ్డి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన గొంతుకగా ఉన్న ఆయన, సొంత పార్టీలోనే నెలకొన్న అంతర్గత విభేదాలు లేదా రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారాస తీర్థం పుచ్చుకోవడం ఆ పార్టీకి నైతిక విజయాన్ని అందించడమే కాకుండా, ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బగా పరిగణించవచ్చు. జీవన్ రెడ్డి వంటి ప్రజాబలం ఉన్న నేత కేసీఆర్ సరసన నిలబడటం వల్ల, కేవలం జగిత్యాల నియోజక వర్గమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో ఉన్న బి.ఆర్.ఎస్ శ్రేణులకు కొండంత అండ లభించినట్లవుతుంది. ఇది కేవలం ఒక సాధారణ రాజకీయ ఫిరాయింపుగా కాకుండా, ఒక బలమైన భావజాల కలయికగా ప్రాజెక్ట్ చేయడం ద్వారా మధ్యతరగతి, విద్యావంతులైన ఓటర్లను ఆకట్టుకోవాలని భారాస యోచిస్తోంది.



జగిత్యాల ప్రాంతం సామాజికంగా అత్యంత చైతన్యవంతమైనది. ఇక్కడ బీసీ సామాజిక వర్గాల ప్రభావం, గల్ఫ్ కార్మికుల సమస్యలు, రైతాంగ పోరాటాలు రాజకీయ ఫలితాలను శాసిస్తాయి. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం 70 నుండి 75 శాతం మధ్య నమోదు కావడం ఇక్కడి ప్రజల రాజకీయ అవగాహనకు నిదర్శనం. ఈ నేపథ్యంలో, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి వంటి పథకాల లబ్ధిదారులను నేరుగా పలకరించడం ద్వారా, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ పథకాల అమలులో జరుగుతున్న జాప్యాన్ని కేసీఆర్ ఎండగట్టే అవకాశం ఉంది. ప్రత్యేకించి 'రైతు భరోసా' అమలులో ఏర్పడిన చిక్కులు, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని, తన హయాంలో వ్యవసాయ రంగం ఎంత సుభిక్షంగా ఉండేదో వివరించడం ద్వారా గ్రామీణ ఓటు బ్యాంకును మళ్ళీ తనవైపు తిప్పుకోవడం ఆయన లక్ష్యం. తెలంగాణ సాధన కోసం సాగిన పోరాటంలో జగిత్యాల పాత్రను గుర్తు చేస్తూ, సెంటిమెంట్‌ను పండించడంలో దిట్ట అయిన కేసీఆర్, తన ప్రసంగంతో ప్రజల భావోద్వేగాలను తట్టిలేప నున్నారు.

ఈ సభ విజయవంతం కావడానికి పార్టీ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు ఇప్పటికే రంగంలోకి దిగి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఓటమి తర్వాత చెల్లాచెదురైన కార్యకర్తలను ఏకం చేయడం, గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేయడంపై వారు దృష్టి సారించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అపారమైన పలుకుబడి కలిగిన నేతలు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎలగందుల రమణ, రాజేశం గౌడ్ వంటి ఉద్దండులు ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వీరితో పాటు కోరుట్లకు చెందిన విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, లోక బాపూరెడ్డి, చెలిమెడ, శ్రీకాంత్ రెడ్డి, బాల్క సుమన్ తదితర నేతల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో విస్తృతమైన జన సమీకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నాయకత్వ బృందం గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ శ్రేణులను చైతన్య పరుస్తోంది.

దశాబ్ద కాలం నాటి అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ భారీ ఎత్తున జనాన్ని తరలించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. దాదాపు లక్ష నుంచి రెండు లక్షల మందితో నిర్వహించనున్న ఈ సభ కోసం పార్టీ శ్రేణులు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ప్రచారం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న జన సమీకరణ భారాసకు ఇది 'జీవన్మరణ' సమస్యగా మారిందని సూచిస్తున్నాయి.

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలను గమనిస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'ఆరు గ్యారంటీల'పై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ అసంతృప్తిని తన వైపు మలుచు కోవడానికి కేసీఆర్ కు జగిత్యాల సభ ఒక చక్కని అవకాశం. అలాగే, బిజెపి రాష్ట్రంలో తన ఉనికిని చాటుకోవాలని చూస్తున్న తరుణంలో, తామే అసలైన ప్రతిపక్షమని నిరూపించుకోవడం భారాసకు అనివార్యం. జగిత్యాల సభ ద్వారా వెలువడే రాజకీయ సందేశం కేవలం జిల్లాకే పరిమితం కాకుండా, గద్వాల నుండి అదిలాబాద్ వరకు ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సభలో కేసీఆర్ ప్రకటించబోయే భవిష్యత్ కార్యాచరణ—అంటే జిల్లాల పర్యటనలు, ప్రజా పోరాటాల రూపకల్పన—పార్టీ మనుగడకు దిశానిర్దేశం చేయనున్నాయి. ఓటమి కారణాలను విశ్లేషించుకున్న తర్వాత, నాయకత్వం మరియు ప్రజల మధ్య పెరిగిన దూరాన్ని తగ్గించుకోవడానికి ఈ బహిరంగ సభను ఒక వారధిగా వాడుకోవాలని పార్టీ పటిష్టమైన నిర్ణయం తీసుకుంది.

జగిత్యాల రాజకీయాల్లో ఏప్రిల్ 20న జరగబోయే ఈ మహాసభ తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలకబోతోంది. అధికార పక్షానికి సవాల్‌గా, ప్రతిపక్షాలకు హెచ్చరికగా, శ్రేణులకు మార్గదర్శకంగా ఈ సభ రూపుదిద్దుకుంటోంది. కేసీఆర్ వాగ్ధాటి, జీవన్ రెడ్డి చేరికతో పెరిగిన నైతిక బలం, ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ నేతల సమన్వయం, మరియు భారీ జనసమీకరణ—ఈ అంశాలు కలిపి భారాస మళ్ళీ పుంజుకుంటుందా లేదా అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వనున్నాయి. రాజకీయాల్లో ఓటమి శాశ్వతం కాదు, గెలుపు నిరంతరం కాదు అనే సత్యాన్ని నమ్మే కేసీఆర్, తన రాజకీయ చతురతతో జగిత్యాల నుండి మళ్ళీ 'జైత్రయాత్ర'ను ఎలా ప్రారంభించబోతున్నారో వేచి చూడాలి. ఈ సభ ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై మరియు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై ఖచ్చితంగా తన ముద్ర వేస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం ఇప్పుడు జగిత్యాల వైపు ఆసక్తిగా చూస్తోంది, ఎందుకంటే అక్కడి నుండి వెలువడే సింహగర్జన రాష్ట్ర రాజకీయ యవనికపై కొత్త సమీకరణాలకు తెరలేపనుంది. ప్రజల్లో ఉన్న నిశ్శబ్ద మార్పును పసిగట్టడంలోనూ, దానిని తమకు అనుకూలంగా మార్చుకోవడం లోనూ ఈ సభ బి.ఆర్.ఎస్ పార్టీకి అగ్నిపరీక్ష వంటిది. ఈ చారిత్రక సందర్భం కేసీఆర్ నాయకత్వ పటిమను, భారాస కేడర్ మనోధైర్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ సభ ప్రభావం రాష్ట్ర రాజకీయ దిశను ఏ విధంగా మారుస్తుందో అన్నది అత్యంత ఆసక్తికరమైన అంశం.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494

# సైబర్ టెక్నాలజీ ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు

## (20 ఏప్రిల్ "నారా చంద్రబాబు నాయుడు జన్మదినం" సందర్భంగా)

**భారతదేశ రాజకీయ రణరంగంలో అలుపెరుగని బాటసారి, రాజకీయ చతుర చాణక్యుడు, అత్యధిక కాలం పాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడిగా సేవలు అందించిన రైతు బిడ్డ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు. 20 ఏప్రిల్ 1950 రోజున ఏపీ రాష్ట్ర తిరుపతి సమీప చిన్న గ్రామం నారావారి పల్లిలో అమ్మనమ్మ- ఖర్జూర నాయుడు దంపతులకు జన్మించిన నారా చంద్రబాబు నాయుడు శేషాపురంలో ప్రాథమిక పాఠశాల, చంద్రగిరిలో ఉన్నత పాఠశాల, 1972లో శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల నుంచి బి ఏ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో ఎం ఏ పట్టా పొందారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు 1970 దశకంలో కళాశాల విద్యార్థిగా నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకొని విద్యార్థి యూనియన్ లీడర్‌గా రుజువు చేసుకొని యూత్ కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయరంగ ప్రవేశం చేశారు.**



**యువజన కాంగ్రెస్ నాయకుడు నారా:**

1975 ఎమర్జన్సీ కాలంలో సంజయ్ గాంధీతో దగ్గరి సంబంధాలను కలిగి కాంగ్రెస్ ముఖ్య నాయకుల దృష్టిని ఆకర్షించారు. 1978 – 83 మధ్య కాంగ్రెస్ తరఫున చంద్రగిరి నుంచి ఏపీ అసెంబ్లీకి ఎన్నికైనారు. తర్వాత స్వల్ప కాలం పాటు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థకు డైరెక్టర్‌గా, తర్వాత తన 28వ ఏటనే రాష్ట్ర సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, చిన్న తరహా నీటి పారుదల శాఖా మంత్రిగా పదవిని చేపట్టారు. నాడు సినిమాటోగ్రఫీ మంత్రిగా నాటి మేటి సినీ హీరో నందమూరి తారకరామారావు దృష్టిలో పడి 1981లో ఎన్ టి ఆర్ కుమార్తె భువనేశ్వరీని వివాహమాడారు.

**తెలుగు దేశం పార్టీ నాయకుడిగా సేవలు:**

ఆంధ్ర రాష్ట్రాన్ని ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1982లో ఎన్‌టిఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ జోరులో 1983లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి ఎన్ టి ఆర్ తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడడం, ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నారా ఓడిపోవడం జరిగింది. ఎన్ టి ఆర్ నాయకత్వంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరిపోయారు చంద్రబాబు. టిడిపీలో చేరిన నాయుడు త్వరగానే పార్టీ విధివిధానాల రూపకల్పనలో చురుకైన భూమికను నిర్వహిస్తూ పార్టీ తెర వెనుక సూపర్ పవర్ స్థాయికి ఎదిగి పోతూ 1985లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. 1984లో తెలుగుదేశం ప్రధాన నాయకులు నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపిన కాంగ్రెస్ ఎన్ టి ఆర్‌కు వ్యతిరేకంగా దొడ్డిదారిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఈ సందర్భంలో నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ చతురతను ప్రదర్శించి 31 రోజుల్లో తిరిగి ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగారు. 1989లో జరిగిన ఎన్నికల్లో బాబు ఎంఎల్ఏగా గెలిచినప్పటికీ మెజారిటీ సాధించని కారణంగా తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షనాయకుడిగా నారా సేవలు అందించారు.

**అత్యధిక కాలం పాటు ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలు:**

1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపీ గెలవడంతో ఎన్‌టిఆర్ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మి పార్వతిని ఎన్ టి ఆర్ వివాహమాడడం, పాలనలో ఆమె జోక్యం పెరగడంతో మామపై తిరుగుబాటు చేసి 1995లో మొదటి సారి సిఎంగా పదవి చేపట్టడంతో మొదలైన రాజకీయ చాతుర్యం దేశ రాజకీయాలలోనే సంచలనం కలిగించారు. 1995 – 2004 మధ్య 9 ఏండ్ల పాటు (1999 ఎన్నికల విజయం) ఉమ్మడి ఏపీకి సిఎంగా పని చేస్తూ హైదరాబాదులో ఐటీ రంగానికి పునాదులు వేయడం ప్రారంభించారు. నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, యూకె ఒకప్రధానాంశం టోనీ బ్లెయిర్‌లను హైదరాబాదుకు రప్పించిన సమావేశం ఏర్పాటు చేసి సంచలనం సృష్టించడా ప్రపంచ దృష్టిని సహితం ఆకర్షించగలిగారు. నాటి ఆంధ్రప్రదేశ్‌ను భారత దేశ సరి "కొత్త సమాచార–సాంకేతిక కేంద్రం"గా మార్చగలిగారు. "విజన్ 2020" పేరుతో తక్కువ ఖర్చుతో విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధిని పరుగులెత్తించగలిగారు. సాగుబడి లాభసాటి కాదనే నినాదంతో 2004 ఎన్నికల్లో రైతుల ఆక్రోశంతో ఘోరంగా ఓటమి చవి చూడడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి గెలిసి తొలి ఏపీ సిఎంగా పదవిని చేపట్టారు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన వై ఎస్ ఆర్ పార్టీ చేతుల్లో ఓటమి చవి చూసారు. ఇటీవల 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా, జనసేన కూటమితో టిడిపీ గెలిచి మరో మారు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులెత్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**బాబును వరించిన పురస్కారాలు, చుట్టు ముట్టిన వివాదాలు:**

28వ ఏటనే శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా పని చేసిన చంద్రుడు ఉమ్మడి ఏపీకి అత్యధిక కాలం సిఎంగా సేవలు అందించారు. విభజన తర్వాత ఏపీ తొలి సిఎంగా ఎన్నికై తనదైన పాలనను కొనసాగించగలిగారు. ఏపీ అసెంబ్లీ ప్రతి పక్షనాయకుడిగా పని చేసిన నాయుడు "సౌత్ ఏసియన్ ఆఫ్ ది ఇయర్", "ఐటి ఇండియన్ ఆఫ్ ది మిలినియం", "బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్", "సిఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్", "ఆదర్శ సిఎం", "ట్రాన్స్‌ఫర్మేటివ సిఎం" లాంటి పలు పురస్కారాలు/గుర్తింపులు పొందిన నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో గాఢమైన విమర్శలు, వివాదాలను కూడా ఎదుర్కొన్నారు. ఓటుకు నోటు కేసు, టిటిడీ బోర్డు అవకతవకలు, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ లాంటి వివాదాలను ఎదుర్కొంటూనే, రెండు వారాల పాటు రిమాండ్ విధింపును సహితం అనుభవించారు. బాబుకు ఏకైక సంతానంగా నారా లోకేశ్ ప్రస్తుతం ఏపీ మంత్రిగా, కార్యనిర్వహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

1995–99, 1999–2004, 2014–19, 2024 నుంచి నేటి వరకు ముఖ్య మంత్రిగా విశిష్ట సేవలు అందించిన చంద్రబాబు, హైదరాబాదును సైబరాబాదుగా, భారత ఐటి హబ్‌గా మార్చడానికి ఆద్యుడిగా తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. వయస్సుకు సంబంధించిన సమస్యలను అధిగమిస్తూ నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలుపడానికి భాజపాతో కలిసి పావులు కదుపుతూనే, అమరావతి కేంద్రంగా రాష్ట్ర సుస్థిరాభివృద్ధిని పరుగులు పెట్టించే విశ్వ ప్రయత్నాలను చేస్తున్నారు. నారా సి. నాయుడు తన లక్ష్యాలను అధిగమించడానికి అన్ని రకాలుగా సఫలం కావాలని కోరుకోవడం దేశ ప్రజలుగా మనందరి బాధ్యత.

హ్యాపీ బర్త్ డే నారా సి నాయుడు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# తెలుగు చిత్రసీమలో ప్రథమ నేపథ్య గాయకుడు ఎమ్మెస్

## ఏప్రిల్ 20... ఎమ్మెస్ రామారావు వర్ధంతి

**"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు.**

మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీయం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.

ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఆయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు.

1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడిం చారు. ఆ చిత్రంలో కథానాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణ రావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకులుగా గుర్తింపు పొందారు.

తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహాత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.

1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్తానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హను మంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమై నాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయ డానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగు లోనికి అనువదించారు, తన పేరుతో అవినాభావ సంబంధ మేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరా బాదులోని చిక్కడ పల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,

# ఇంద్రవెల్లి మారణహోమానికి @ 45 ఏళ్లు

## ఆదివాసులకు అండగా నిలిచిన పోరకల దొరలు..

**భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఉద్యమ బాటన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో 1981 ఏప్రిల్ 20న కదం తొక్కడంతో జనసంద్రంతో సభ నిండుకున్నది.అక్కడ చేరుకున్న పోలీసులలో ఒక కానిస్టేబుల్ ఆదివాసి మహిళను అనుచితంగ ప్రవర్తించడంతో ప్రాణానికన్నా శీలం ముఖ్యమని భావించే ఆమహిళా చేతులో ఉన్న కొడవలితో దాడి చేయడంతో పోలీసులు రెచ్చిపోయి జరిపిన కాల్పుల్లో గోండు ప్రజలు లెక్కలేకుండా చనిపోయారు. ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసుల కాల్పుల సంఘటనలో ఆదివాసుల హక్కులు ప్రపంచానికి తెలియడమే కాకుండా మరో జలియన్ వాలాబాగ్ గా చరిత్రగా నిలిచింది.**




పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నక్సల్బరీ గ్రామంలో భూస్వాములపై ఆదివాసీ రైతులు తిరుగుబాటుతో వెలుగులోకి వచ్చిన వారి ఉద్యమం శ్రీకాకుళం చేరుకొని భూమి భుక్తి విముక్తి కోసం రైతంగ పోరాటాలకు ఊపిరి పోసింది. కరీంనగర్ జిల్లాలో విద్యార్థి రైతాంగా పోరాటాల స్ఫూర్తితో జగిత్యాల జైత్రయాత్ర సాగింది. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులకు (గోండు గిరిజనులకు)అండగా నిలిసింది. అర ఆకలితో బతుకు వెల్లదీసిన గోండులు ఆకలి,అనారోగ్యం బారిన పడీ ప్రాణాలు కాపాడే వారు లేక దిగజారుతున్న బతుకులకు దిక్కు లేకపోవడం కుంగు బాటుకు గురి చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా విస్తరించిన అడవిలో వ్యాపారులు పటేల్ పట్వారి వ్యవస్థ చేస్తున్న, ఆగడాలు, దోపిడికి, ఆదివాసులు గురికావడంతో దిక్కులేక దిగులు పడుతున్న తరణంలో 1974 సంవత్సరం లలో అడుగుపెట్టిన అన్నల(పొరకలసార్లు) ఆధ్వర్యంలో ఆదివాసులకు అండగా ఉండడంతో ఆకుల కల్లాలపై ఆదివాసుల పెత్తనం పెరగడం తో పీపుల్స్ వార్ ( ప్రజల యుద్ధం )ఆధ్వర్యంలో రైతు కూలి సంఘం ఉద్యమించడంతో ఆదివాసులు పిలుచుకునే పొరకల దొరల అండతో అడవి పై భూమిపై మాదే హక్కు అంటూ జిల్లాలో పోడు భూములను దున్నుకోవడం ఉద్యమించసాగారు. వేలాది ప్రభుత్వ భూములను కబ్జా చేసుకున్న పెత్తందారుల పెత్తనం కోల్పోయిన పాలకులు పటేల్ పట్వారిలకు,ప్రభుత్వంకు కంటి నిండ కునుకు లేకుండా పోయింది. జల్–జంగిల్–జమీన్ ఆదివాసీలు తమ భూములు, అడవి, హక్కుల కోసం ఉద్యమించారు. సీపీఐ యంఎల్ "పీపుల్స్ వార్ ( ప్రజలయుద్ధం) ఆధ్వర్యంలోని గిరిజన రైతు కూలీ సంఘం, ఆదివాసీలకు భూమీ పట్టాల కోసం భూస్వాముల భూమి ఆక్రమణలను నిరసిస్తూ ఇంద్రవెల్లిలో సభ ఏర్పాటు చేసింది.అడవిపై హక్కుల కోసం ఆదివాసీలు ఈ సభకు పెద్ద సంఖ్యలో ఆదివాసీలు విల్లు, బాణాలు, కర్రలతో తరలివచ్చారు. 1981 ఏప్రిల్ 20 న ఆదివాసీలు నిరసన తెలుపుతుండగా పోలీసులు సభపై కాల్పులు జరిపారు. ఒక కానిస్టేబుల్‌ను చంపారని అందువల్లే కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసుల ఆరోపణ..అమరులైన గిరిజనులు ఘటనలో అధికారికంగా 13 మంది ఆదివాసీలు మరణించినట్లు ప్రకటించారు, కానీ అనధికారికంగా వందల మంది చనిపోయారని, చాలా మంది ఆదివాసీలు అడవుల్లోకి పారిపోయారని, కొందరు చనిపోగా వారి మృతదేహాలను కూడా పోలీసులు దహనం చేశారని ఆరోపణలు ఉన్నాయి.సభ ప్రాంతంలో పోలీసులు 144 సెక్షన్ సభలపై నిషేధం విధించారు, సభ విజయవంతం కోసం ఆదివాసులు అధిక సంఖ్యలో సభకు తరలి వచ్చినారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా మేధావుల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివాసీల భూ హక్కుల పోరాటాన్ని అణచివేయడానికి ఈ కాల్పులు జరిపారని విమర్శలు వచ్చాయి.ఘటన జరిగిన చోట ఆదివాసీల అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు, దీనిని పోలీసులు 1986లో కూల్చివేసి, తర్వాత ప్రజా నిరసనలకు తలొగ్గిన ప్రభుత్వం స్థూపాన్ని నిర్మించడానికి ఒప్పుకొంది. ఈ ఘటన జరిగి నేటికీ 45 ఏళ్లు, ఆదివాసీ ప్రజల కోసం చేసిన త్యాగాలకు ప్రతీకగా దూరం ప్రాంతాలనుండి చుట్టు గ్రామాల నుండి జాతర లాగ ప్రజలు ఎడ్ల బండ్ల పై ఇంద్రవెల్లికి వచ్చిస్తూపం వద్ద ప్రతి ఏట అమరుల త్యాగాలను ఎత్తి పట్టుతు చుట్టు ప్రాంతం ప్రజలు నివాళులు అర్పిస్తారు.



బాలసాని రాజయ్య
సీనియర్ జర్నలిస్ట్
9866102315

# కొబ్బరి పాలతో చికెన్ బిర్యానీ

**కావాల్సిన పదార్థాలు: అర కిలో చికెన్, రెండు కప్పుల బియ్యం, ఒక కప్పు కొబ్బరి పాలు, రెండు ఉల్లిపాయలు, మూడు టమాటాలు, నాలుగు పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒక కప్పు పెరుగు, ఒక టేబుల్ స్పూన్ కారం, అర టేబుల్ స్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు, మూడు టేబుల్ స్పూన్స్ నూనె, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు, పుదీనాను తీసుకోవాలి.**

చికెన్ ఇలా మారినేషన్ చేయాలి: చికెన్‌లో కొద్దిగా పెరుగు, రుచిగా సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ కారం, అర టేబుల్ స్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వాటిని నానానివ్వాలి.



ఆ తర్వాత కుక్కర్‌లో కొద్దిగా నెయ్యి వేసి బాగా వేడి చేయాలి. అది వేడయ్యాక మసాలాలు కొద్దిగా దాల్చిన చెక్క, నాలుగు లవంగాలు, మూడు యాలకులు, బిర్యానీ ఆకు వేసి బాగా వేయించాలి. కట్ చేసిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు కలర్‌లోకి వచ్చే వరకు వాటిని వేయించాలి. ఇప్పుడు దీనిలో నాలుగు పచ్చిమిర్చి, మూడు టమాటాలు వేసి మెత్తగా అయ్యే వరకు కుక్ చేసుకోవాలి.



ముందుగా మారినేట్ చేసిన ఈ మిశ్రమంలో చికెన్ వేసి 15 నిమిషాల పాటు మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. చివర్లో పుదీనా, కొద్దిగా కొత్తిమీరను వేసి బాగా కలుపుకోవాలి ఆ తరువాత నానబెట్టిన బియ్యం, ఒక కప్పు కొబ్బరి పాలు, అవసరమైన నీళ్లు పోయాలి. ఉప్పు వేసి 23 విజిల్స్ వచ్చేవరకు బాగా ఉడికించాలి.

# 'ఎస్ఐఆర్ శిక్షణ' విజయవంతం

## ఓటరు జాబితా సవరణలో చురుకుగా పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు
## డీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్




**కరీంనగర్, ఏప్రిల్ 19 (నినాదం ):** కరీంనగర్ నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-- 2026) ఓరియెంటేషన్ మరియు శిక్షణ కార్యక్రమం విజయవం తంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా హాజరయ్యారు. జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు మొహమ్మద్ తాజోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అబ్దుల్ ముజీబ్ అయ్యూబ్, ఎహ్తెషామ్ ఉల్ హక్, వసీం అక్షమ్ బూత్ స్థాయి ప్రతినిధుల బాధ్యతలు, ఓటర్ల నమోదు విధానం, ధృవీకరణ ప్రక్రియ, స్వీయ మ్యాపింగ్, కుటుంబ మ్యాపింగ్, అలాగే అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన పొందగా, భవిష్యత్తులో బూత్ స్థాయి ప్రతినిధులుగా సేవలందించేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ పారదర్శక ఓటరు జాబితా కోసం ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, ఇక్రమ్ సికిందర్, నేహాల్ అహ్మద్, అహ్మద్ అలీ, లేయాక్ ఖాద్రీ, ముస్తాక్, అబ్దుల్ రహేమాన్, ఎండీ చాంద్, ఆమెర్, గంగుల దిలీప్, జమీల్ అహ్మద్ భాయ్, బషీర్, అబ్దుల్ బారి, అజీం, సలీం, ఖాజా పాషా, అహ్మద్, సర్వర్ ఖాన్, ఎండీ ఖలీంమొద్దీన్, సలీంమొద్దీన్, బొబ్బిలి విక్టర్, సుంకరి గణపతి, హసీనా, శిల్ప, వసీం, రాజ్ కుమార్, అజ్మత్, షాహిద్, ఫజల్, ఇమ్రాన్, ఖాజా ఖాన్, కరీం, అజీమ్, ఫిరోజ్, మంద మహేష్, హైమద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఈ కథనం చదవకపోయినా

# పర్వాలేదు!

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారం అనేది ఆక్సిజన్ వంటిది, కానీ దురదృష్టవశాత్తూ నేటి వేగవంతమైన ప్రపంచంలో పౌరులు తమకు నేరుగా సంబంధం లేని ఏ విషయాన్నైనా "చదవకపోయినా పర్వాలేదు" అనే ధోరణిలో వదిలేస్తున్నారు. 2024 లో వెలువడిన అంతర్జాతీయ పౌర హక్కుల నివేదికల ప్రకారం, ఏ దేశంలోనైతే ప్రజలు ప్రభుత్వ జీవోలను, బడ్జెట్ కేటాయింపులను మరియు విధాన నిర్ణయాలను విశ్లేషించడం తగ్గిస్తారో, అక్కడ జవాబుదారీతనం క్రమంగా క్షీణిస్తుంది. మన రాష్ట్రంలో కూడా సాగునీటి ప్రాజెక్టుల వ్యయంపై లేదా స్థానిక మున్సిపల్ నిధుల వినియోగంపై వెలువడే అధికారిక నివేదికల పట్ల సామాన్యుల్లో ఆసక్తి తగ్గడం ఆందోళనకరమైన విషయం. పక్కా ఆధారాలు, గణాంకాలను పరిశీలించకుండా కేవలం పైపై వార్తలతో సంతృప్తి పడటం వల్ల, వ్యవస్థలో జరుగుతున్న దీర్ఘకాలిక మార్పులను మనం గమనించలేకపోతున్నాము.



చారిత్రక ఆధారాలను మరియు ప్రస్తుత ఆర్థిక సర్వేలను పరిశీలిస్తే, పారదర్శకత లేనీ చోట అవినీతి వేళ్ళూనుకుంటుందని స్పష్టమవుతోంది. ఉదాహరణకు, గత దశాబ్ద కాలంలో తెలంగాణలో అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలపై 'కాగ్' సమర్పించిన ఆడిట్ నివేదికలను చదివితే, నిధుల మళ్లింపు ఎక్కడ జరుగుతుందో క్షేత్రస్థాయి ఆధారాలతో సహా అర్థమవుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసంలో వెలువడే బడ్జెట్ ప్రసంగాల్లోని అంకెలకు, వాస్తవంగా ఖర్చయ్యే నిధులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పౌరులు గమనించనంత కాలం, అడిగే వారు లేరనే ధీమా అధికారుల్లో పెరుగుతుంది. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం సేకరించిన డాక్యుమెంట్లు, ప్రభుత్వ గెజిట్లు క్షేత్రస్థాయి విచారణ నివేదికలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు. పత్రాలను విశ్లేషించే ఓపిక లేకపోవడమే పాలకులు తీసుకునే వివాదాస్పద నిర్ణయాలకు పరోక్షంగా బలాన్నిస్తోంది. ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాదు, ధృవీకరించదగిన ఆధారాలతో వ్యవస్థను ప్రశ్నించే ఒక నైతిక బాధ్యత.

పాలనలో జరిగే ప్రతి ఆలస్యాన్ని లేదా లోపాన్ని కేవలం ఉద్దేశపూర్వక తప్పిదంగా చూడటం కూడా సరైనది కాదు. ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులు, నిధుల విడుదల లోని జాప్యం, చట్టపరమైన చిక్కులను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. విమర్శ అనేది పదునుగా ఉండాలి కానీ అది వ్యక్తిగత దూషణగా మారకూడదు; అది వ్యవస్థను ప్రక్షాళన చేసేదిగా ఉండాలి తప్ప భంగపరిచేదిగా ఉండకూడదు. బాధ్యతాయుతమైన పీఠాలపై ఉన్న వ్యక్తులు తమ నిర్ణయాల వెనుక ఉన్న కారణాలను వివరించే అవకాశాన్ని పత్రికా ధర్మం కల్పించాలి. ఇతర పక్షం వాదనను కూడా విన్నప్పుడే ఒక విశ్లేషణకు సమతుల్యత, న్యాయబద్ధత చేకూరుతాయి. చట్టపరమైన పరిమితులకు లోబడి, నైతిక విలువలను పాటిస్తూ రాసే కథనాలు మాత్రమే దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. ఒక పక్కా విశ్లేషణాత్మక వ్యాసం ఎప్పుడూ ప్రజా ప్రయోజనాన్ని మరియు వ్యవస్థాగత సుస్థిరతను సమన్వయం చేస్తూ సాగాలి.

ఒక గ్రామంలో పడాల్సిన పాఠశాల భవనం నిధులు పక్కదారి పట్టినా లేదా ఒక ఆసుపత్రికి రావాల్సిన మందుల సరఫరా ఆగిపోయినా, దాని ప్రభావం మొదట పడేది అట్టడుగు వర్గాల పైనే. సమాచారం పట్ల నిర్లక్ష్యం వహించడం అంటే మన హక్కులను మనం వదులుకోవడమే. అక్షరాస్యులైన పౌరులు, ముఖ్యంగా విద్యావంతులు, పాత్రికేయులు, సమాజానికి కళ్ళుగా ఉండి వాస్తవాలను వెలికితీయాలి. లోతైన విశ్లేషణ, పక్కా ఆధారాలు, సమతుల్య దృక్పథంతో కూడిన వార్తలే రేపటి చైతన్యవంతమైన సమాజానికి పునాదులు. ప్రశ్నించండి మరియు నిజమైన పారదర్శకత కోసం తోడ్పడండి ఎందుకంటే మౌనం కంటే శక్తివంతమైన అంగీకారం మరొకటి లేదు.



**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170**

# తెలుగు చిత్రసీమలో ప్రథమ నేపథ్య గాయకుడు ఎమ్మెస్

## నేడు ఎమ్మెస్ రామారావు వర్ధంతి

**"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాలయాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరాకాండ ప్రతిధ్వనించడం కద్దు.**

మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్దులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.

ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు



మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఆయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు.

1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడిం చారు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి. హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకు లుగా గుర్తింపు పొందారు.

తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహాత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచీ 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.

1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హను మంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమై నాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయ డానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగు లోనికి అనువదించారు, తన పేరుతో అవినాభావ సంబంధ మేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరా బాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**




# ఈ చిన్న ట్రిక్ తెలిస్తే రోజూ రూ. 6 వేలు మీ సొంతం..! ఎంత ఇన్వెస్ట్ చేయాలంటే..?

ప్రస్తుతం యువతలో స్టాక్ మార్కెట్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలనే ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా ఆప్షన్స్ ట్రేడింగ్ ద్వారా రోజువారీగా రూ.

5,000 నుంచి రూ. 6,000 సంపాదించి, నెలకు లక్ష రూపాయల ఆదాయాన్ని చేరుకోవడం సాధ్యమేనని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ మార్గాన్ని ఎంచుకునే వారు మార్కెట్ పరిస్థితులతో పాటు నష్టాలను కూడా ఎదుర్కొనేలా వ్యూహాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు.



పెట్టుబడి రకాలు, వాటితో ముడిపడి ఉన్న రిస్క్ గురించివిశ్లేషిస్తూ.. సురక్షితమైన బ్యాంక్ డిపాజిట్ల నుంచి అత్యంత రిస్క్‌తో కూడిన ఆప్షన్స్ ట్రేడింగ్ వరకు వివిధ రకాలు ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ డిపాజిట్లు లేదా పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల్లో రిస్క్ ఉండదు కానీ, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే వాటి నుంచి వచ్చే లాభం చాలా తక్కువగా ఉంటుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్, ముఖ్యంగా ఆప్షన్స్ ట్రేడింగ్ అనేది 'అధిక రిస్క్ -- అధిక లాభం' అనే సూత్రంపై పనిచేస్తుంది. మార్కెట్ అవగాహన ఉన్నవారు ఒకే రోజులో పెట్టుబడికి మించిన లాభాలను ఆర్జించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.



మరోవైపు, భారత స్టాక్ మార్కెట్ ముఖచిత్రం గడిచిన కొన్నేళ్లలో గణనీయంగా మారింది. సెబీ ఇటీవల ట్రేడింగ్‌లో లివరేజ్, ఎక్స్‌పోజర్ నియమాలను కఠినతరం చేసింది. దీనివల్ల గతంలో ఉన్నట్లుగా తక్కువ పెట్టుబడితో భారీ మొత్తంలో ట్రేడింగ్ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. మార్కెట్ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు ఇది ఇన్వెస్టర్ల భద్రతకు అవసరమని నిపుణులు భావిస్తున్నారు. కేవలం అదృష్టాన్ని నమ్ముకుని కాకుండా, మార్కెట్ సబ్జెక్టును క్షుణ్ణంగా చదువుకుని ప్రవేశించడం ద్వారా మాత్రమే ఈ రంగంలో నిలదొక్కుకోగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



నినాదం మార్కెట్

# భారత్‌కు 'ఆటోగ్రాఫ్ కలెక్షన్ హోటల్' బ్రాండ్

## హరియాణాలోని కర్నాల్‌లో నూర్‌మహల్‌తో ప్రారంభం

**కర్నాల్:** అంతర్జాతీయ ఆతిథ్య సంస్థ మారియట్ ఇంటర్నేషనల్, హరియాణాలోని కర్నాల్‌లో నూర్‌మహల్ హోటల్‌తో మన దేశంలో తన 'ఆటోగ్రాఫ్ కలెక్షన్ హోటల్' బ్రాండ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కర్నాల్‌లోని ఎన్‌హెచ్ 44 హైవేపై ఉన్న కర్నల్ మన్‌బిర్ చౌదరి యాజమాన్యంలోని 176 గదులున్న ఈ రాజభవనం తరహా హోటల్, ఈ ప్రాంతంలోని భారతీయ కళ, కళాఖండాల సేకరణకు నిలయంగా ఉంది. మారియట్ ఇంటర్నేషనల్ అసాధారణమైన హోటల్ బ్రాండ్ల గ్లోబల్ పోర్ట్‌ఫోలియోలో భాగమైన ఆటోగ్రాఫ్ కలెక్షన్ హోటల్స్, చారిత్రాత్మక గ్రాండ్ ట్రంక్ రోడ్డు వెంట ఢిల్లీ-ఎన్‌సీఆర్ కర్నాల్‌లో 176 గదుల కలెక్టర్స్ ప్యాలెస్ అయిన నూర్‌మహల్‌ను ప్రారంభించడంతో భారతదేశంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. దీంతో ఇది దేశంలో మారియట్ బోన్‌వాయ్ 19వ బ్రాండ్‌గా నిలిచింది. 'ఆటోగ్రాఫ్ కలెక్షన్ హోటల్స్' బ్రాండ్‌కు ప్రపంచవ్యాప్తంగా 55కు పైగా దేశాల్లో 360కి పైగా ప్రోపర్టీలు ఉన్నాయి. దక్షిణాసియాలో నూర్‌మహల్ అటువంటి 235వ హోటల్‌గా ఉండనుంది.

# బీమా తరహాలో పింఛన్ల రంగంలోకి నూరుశాతం ఎఫ్‌డీఐలు!

**ఢిల్లీ:** బీమా రంగం తరహాలో పింఛన్ల రంగంలోనూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని నూరు శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సంబంధిత బిల్లును తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీమా రంగంలోకి నూరు శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. అంతకు ముందు 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని 100 శాతానికి పెంచుతూ గతేడాది పార్లమెంట్ చట్టం చేసింది.



పింఛను రంగంలో ప్రస్తుతం ఉన్న 49 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని నూరు శాతానికి పెంచాలంటే 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం - 2013కు సవరణలు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లునే వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బిల్లులో పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి నేషనల్ పెన్షన్ సిస్టం (ఛీూ) ట్రస్ట్‌ను వేరు చేసే సవరణను కూడా పొందుపరచనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్‌పీఎస్ ట్రస్ట్ వద్ద ఉన్న అధికారాలు, విధులన్నింటినీ ఓ ఛారిటబుల్ ట్రస్ట్ లేదా కంపెనీల చట్టం పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి దీన్ని పూర్తిగా వేరు చేసి 15 మంది సభ్యులతో కూడిన ఓ బోర్డును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఈ పండు తింటే చాలు..!

## బ్యూటీ పార్లర్‌కు వెళ్లే పని ఉండదు..

**డ్రాగన్ ఫ్రూట్ అంటే..?:**
కాక్టస్ జాతికి చెందిన ఈ పండును హిందీలో కమలం అని కూడా పిలుస్తారు. దీని పై తొక్క గులాబీ లేదా ఎరుపు రంగులో ఉండి, ఆకుపచ్చని ముళ్ల వంటి భాగాలతో డ్రాగన్ ఆకారాన్ని పోలి ఉండటం వల్ల దీనికి ఆ పేరు వచ్చింది. ఇందులో తెల్లటి గుజ్జు, ఎర్రటి గుజ్జు గల రెండు ప్రధాన రకాలు అందుబాటులో ఉన్నాయి.



**చర్మ ఆరోగ్యానికి ఎలా తోడ్పడుతుంది?:**
డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ సి చర్మంలో కొల్లాజెన్‌ను పెంచి చర్మాన్ని దృఢంగా, యవ్వనంగా ఉంచుతుంది. ఇది ముడతలు, సన్నని గీతలను తగ్గిస్తుంది. ఇది శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపడం ద్వారా చర్మానికి లోపలి నుండి సహజమైన మెరుపును ఇస్తుంది. చర్మంపై వాపును తగ్గించి, మొటిమలు మరియు మచ్చల సమస్యను దూరం చేస్తుంది. విటమిన్ ఇ, అధిక నీటి శాతం ఉండటం వల్ల చర్మం పొడిబారకుండా మృదువుగా మారుతుంది.

**14 రోజుల మ్యాజిక్:**
నిపుణుల ప్రకారం.. డ్రాగన్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగంగా చేసుకుంటే దశలవారీగా ఫలితాలు కనిపిస్తాయి. మొదటి వారం చర్మంలో పొడిదనం తగ్గి, ముఖం తాజాగా కనిపిస్తుంది. 10వ రోజు నాటికి చర్మపు రంగు మెరుగుపడి, అలసట తగ్గుతుంది. 14వ రోజుకు చర్మం తన సహజ కాంతిని, మృదుత్వాన్ని తిరిగి పొందుతుంది.

**ఎలా తీసుకోవాలి?:**



ఈ పండును పరగడుపున లేదా ఉదయం అల్పాహారంతో తీసుకోవడం శ్రేయస్కరం. జ్యూస్ లేదా స్మూతీ రూపంలో తీసుకుంటే పోషకాలు త్వరగా శరీరానికి అందుతాయి. అంతేకాకుండా దీని గుజ్జును నేరుగా ముఖానికి ఫేస్ మాస్క్‌లా వేసుకోవడం వల్ల చర్మం తక్షణ ఉపశమనం పొందుతుంది.

డ్రాగన్ ఫ్రూట్ కేవలం సౌందర్యానికే కాదు, తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. అయితే కేవలం ఆహారమే కాకుండా సరైన నిద్ర, తగినంత నీరు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించినప్పుడే ఈ సౌందర్య ఫలం పూర్తి ఫలితాలను ఇస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆశ వర్కర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

### ఆశా వర్కర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 19( నినాదం):** ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తనువంత కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఆశా వర్కర్లు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూతగిన వేతనాలు ఇవ్వడం లేదని, ఇప్పటివరకు పారితోషికాల మీదనే పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పలు సార్లు ధర్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది ఆశా వర్కర్లు సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నారని వివరించారు. ఏఎన్‌ఎం శిక్షణ పూర్తి చేసిన వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తమ పనులకు అవసరమైన మొబైల్ ఫోన్ సదుపాయం కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 19(నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్చెరు సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ కాలనీ అభివృద్ధి సమావేశం



**అల్వాల్, ఏప్రిల్ 19(నినాదం):** ఓల్డ్ ఆల్వాల్ లక్ష్మీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి నాగేశ్వరరావుఅధ్యక్షతన కాలనీ కార్యాలయంలో నిర్వహించుకున్నారు. కాలనీ లో మైనంపల్లి హనుమంతరావు అన్నగారీ సహకారంతో గతంలో కాలనీ కి బాక్సు డ్రైన్ వాటర్ పైప్ లైన్ మంజూరి చేయించి పూర్తి చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో సీసీ రోడ్ మంజూరి గురించి ప్రతిపాదనలు పంపినట్లు సంక్షేమ నాయకులు తెలిపారు అతితోందరలో పని పూర్తి చేసి కాలనీ పోయాగంలోకి వస్తుందన్నారు. అమ్మవారి గుడి కి పైన టిన్స్ వేయాలని క్రింద ఫ్లోరింగ్ బండలు వేయాలని సమావేశంలో తీర్మానించారు. కాలనీ పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని. ఇతరుల పట్ల పట్ల గౌరవంగా మెదలాలని తీర్మానించాము. ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు, శ్రీకాంత్ రావు, సుధాకర్ రెడ్డి, సాయిరాం గౌడ్,నారాయణ, రవి శంకర్, శివప్రసాద్, శివాశరనప్ప, భాస్కర్ గౌడ్, జైపాల్ రెడ్డి, నాగన్న, శ్రీనివాస్, అనంత శర్మ , అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య రంగ అభివృద్ధికి నందిని సిధారెడ్డి కృషి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్దిపేట ఏప్రిల్ 19(నినాదం):** తెలంగాణ సాహిత్య రంగ అభివృద్ధికి నందిని సిధారెడ్డి ఎంతో కృషి చేశారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. డాక్టర్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం లభించిన సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో నిర్వహించిన పౌర సన్మానంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల నగదు పురస్కారాన్ని,తెలంగాణ తల్లి అస్తిత్వం ముఖ్యమని కోటి రూపాయల నగదు తో పాటు 300 గజాల స్థలాన్ని ఆయన తిరస్కరించారన్నారు.సిధారెడ్డి తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ఉద్యమకారులను కవులు,కళాకారులను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఆయన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపిరి పోసాయన్నారు.సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం రావడం తెలంగాణతో పాటు సిద్దిపేట ప్రాంతానికి దక్కిన గౌరవమన్నారు.ఆస్తుల కంటే స్థిర అస్తిత్వమే తన ప్రాణంగా భావించి నందిని సిద్ధారెడ్డి తెలంగాణ సాహిత్యం కోసం పనిచేశారన్నారు.కెసిఆర్ సీఎం అయ్యాక ఉన్నత స్థాయి పదవి ఇస్తానంటే తీసుకోకుండా సాహిత్య రంగంలో జరగాల్సింది ఇంకా చాలా ఉంది సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసి తనకు బాధ్యతలు ఇవ్వాలని కేసిఆర్ కు కోరారన్నారు.దీంతో కేసీఆర్ సాహిత్య అకాడమీ ఏర్పడి చేసి సిద్ధారెడ్డికి బాధ్యతలు అప్పగించడంతో ప్రపంచంలోనే తెలుగు మహాసభలు హైదరాబాద్ లో ఎంతో అద్భుతంగా నిర్వహించారన్నారు. ఆంధ్ర వారే ఈ తెలుగు మహాసభలు నిర్వహించవచ్చని తెలంగాణ వారికి తెలుగు మహాసభలు నిర్వహించరాదని సృష్టించిన అపోహలను తొలగించి ఎంతో గొప్పగా ఈ మహాసభలు నిర్వహించడం ఆయన గొప్పతనమన్నారు.నందిని సిద్ధారెడ్డి పొగడ్తలు,సన్మానాలకు దూరంగా ఉంటూ సాహిత్యం కోసం ప్రజల కోసం ఎంతో పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టియు డబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, సంఘాల ప్రతినిధులు దేవి ప్రసాద్, కే, అంజయ్య, కల్యకుంట్ల రంగచారి , నాయకులు కడవేరుగు రాజానర్సు, వేలేటి రాధాకృష్ణ శర్మ, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, గ్యాదరి పరమేశ్వర్, పాప్పయ్య గౌడ్, విక్రాంరెడ్డి, శ్రీహరి యాదవ్,సాహితి మిత్రులు, పౌర, ప్రజా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపల్లి మాధవి



**వికారాబాద్, ఏప్రిల్ (నినాదం):** దేశ మహిళలకు రాజకీయ హక్కులు, గౌరవం, సమాన ప్రాతినిధ్యం కల్పించాలనే మహత్తర లక్ష్యంతో దేశ ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక చారిత్రాత్మక విప్లవాత్మక నిర్ణయమని ఇది కేవలం బిల్లు కాదని దేశ మహిళల గౌరవానికి, భవిష్యత్తుకు ఇచ్చిన హామీ. అలాంటి కీలకమైన బిల్లును పార్లమెంట్‌లో అవమానించే రీతిలో అడ్డుకోవడం కాంగ్రెస్ కూటమి చేసిన చర్య సిగ్గుచేటు మాత్రమే కాదు, దేశ మహిళలపై చేసిన అవమానంగా భావిస్తున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపల్లి అనురాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా సాధికారత గురించి గొప్పగా మాట్లాడే వారు, అమలు దశలో మాత్రం వెనక్కి తగ్గడం వారి అసలు ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తోందన్నారు. 1992లో 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన తరువాత, దేశం మొత్తం మహిళల నాయకత్వాన్ని చూసింది. కానీ ఇప్పటికీ పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళలకు పూర్తి స్థాయి అవకాశాలు ఇవ్వకుండా అడ్డుకోవడం వెనుక రాజకీయ స్వార్థం తప్ప మరొకటి లేదని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వైఖరి మరింత ఆశ్చర్యకరంగా ఉందని మహిళల హక్కుల విషయంలో స్పష్టత లేకుండా, ఈ బిల్లుకు అడ్డంకులు సృష్టించడం ద్వారా ఆయన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారన్నారు. ఇది కేవలం రాజకీయ వైఫల్యం కాదని సామాజిక బాధ్యత నుండి పారిపోవడమే అన్నారు. దేశ మహిళలను తక్కువ అంచనా వేయడం కాంగ్రెస్ కూటమి చేస్తున్న అత్యంత పెద్ద పొరపాటని, ఈ దేశ మహిళలు చరిత్రలో ఎన్నో సార్లు తగిన సమాధానం ఇచ్చారని ఇప్పుడు కూడా అదే జరుగుతుందని అన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో బలమైన తీర్పు ఇస్తారని తెలిపారు. మహిళల గౌరవం కోసం, హక్కుల కోసం, భవిష్యత్తు కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఇదే మా నిబద్ధత, ఇదే మా పోరాటమని అన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** జిల్లా పరిధిలోని పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోదాంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో,మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 2400 గిట్టుబాటు ధరను అందిస్తున్నదని తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి,ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జిల్లా డీసీఎంఎస్ అధికారి వెంకటరమణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్లు,ఎం డి ఎజాజ్, బాదం శ్రీనివాస్, ఎండి హరీష్, అక్బర్, చిన్ననర్సింలు, సర్వర్, గోపాల్, మార్కెట్ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కర్రోళ్ల అన్నమ్మకు దళిత రత్న అవార్డు



**చేర్యాల, ఏప్రిల్ 19 (నినాదం):** భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్, బిఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు, దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్, చేతుల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు, దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కర్రోళ్ల అన్నమ్మ తెలిపారు. ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డుకు కృషి చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు




**దుబ్బాక ఏప్రిల్ 19 (నినాదం):** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మాజీ ఎంపీటీసీ మంద చంద్రసాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్ సతీష్, సీనియర్ నాయకులు బాల్తె వెంకటేశం, పాతూరి వెంకట్ రెడ్డి, ఎల్లన్న సురేందర్ రెడ్డి, కూతురి కుమారస్వామి, సందిరి శరత్ రెడ్డి, షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల బాల్ నర్స్, కాకి కొండలు, దేవర మైపాల్ యాదవ్, మధుగని వెంకట్, ఎదురు బాల్ రాజ్, పయ్యావుల భూమయ్య, స్వామి గౌడ్ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.

# పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ భీమ్ భరత్



**వికారాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద గగ్రామానికి చెందిన పోతురాజు రాధకృష్ణ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఆదివారం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని మెథడిస్ట్ చర్చి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాడైనా నేడైనా పేదల పక్షాన ఉంటుందని అన్నారు. పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ళను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడినట్లు చెప్పారు. పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, సర్పంచ్ నరసింహరెడ్డి, నాయకుడు ప్రభాకర్ రెడ్డి, నాయకులు గణపురం ప్రసాద్, అనంత రాములు ,శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి, బందయ్య గౌడ్, దయాకర్ రెడ్డి శేఖర్,తిప్పు సుల్తాన్, సంగమేశ్ ప్రసాద్, మానయ్య, ఉప సర్పంచ్ లుమల్లేష్, రాజు, మహేందర్ రెడ్డి,రాజు,రాములు, త్యాగ రాజు,సందీప్, పర్మయ్య జంగయ్య,శ్యాంకిషోర్,విష్ణు వర్ధన్, రాహుల్,ప్రభాకర్ రెడ్డి,పాండు రంగా రెడ్డి ,వెంకయ్య, మీరజ్ ,అమీర్ , బబ్లూ,భుజంగం,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట నుండి ఇండియా టీమ్‌లో ఆడాలి.. బ్లూ జర్సీ వేసుకోవాలి

### వచ్చే కెసిఆర్ ట్రోపికి ఉమేన్స్ క్రికెట్ ట్రోపి కూడా ఏర్పాటు చేస్తాం

### చదువులోనైనా, ఆటల్లోనైనా, ఉద్యోగంలోనైనా నిరంతర సాధన అవసరం

### సిద్దిపేట స్టేడియంలో కెసిఆర్ క్రికెట్ ట్రోపి ఫైనల్‌లో పాల్గొని విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**సిద్దిపేట ఏప్రిల్ 19(నినాదం):** సిద్దిపేట మట్టి బిడ్డ ఇండియా టీమ్ లో ఆడలన్నదే నా కల.. అప్పుడే సిద్దిపేట స్టేడియానికి సార్థకత అని, ఇండియా టీమ్ లో ఆడాలి.. బ్లూ జర్సీ వేసుకోవాలన్నదే నా తపన అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట స్టేడియం లో కెసిఆర్ ట్రోపి క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో పాల్గొని విజేత లకు బహుమతుల ప్రధానోత్సవం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్డే వరల్డ్ కప్, టి.20 వరల్డ్ కప్, ఐపీఎల్ టోర్నమెంట్ లు అయినా సమయానికి జరగకపోవచ్చు. కానీ మన కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ మాత్రం ఖచ్చితంగా ప్రతీ సంవత్సరం సమయానికి స్టార్ట్ అవుతుందన్నారు..ఈరోజు ఫైనల్ మ్యాచ్ తో టోర్నీ ముగిసిందని, ఒక్కోసారి ఒక్కో టీమ్ ఫైనల్లో విజేతగా నిలుస్తున్నది. గత ఏడాది లో తమ ఓటమికి గల లోటుపాట్లను సరిదిద్దుకుంటూ తమ జట్లను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు... క్రికెట్ అంటే కేవలం ఒక ఆట మాత్రమే కాదు. ఒక కమ్యూనిటీ అని .అందరూ కలిసికట్టుగా ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ చాటి చెబుతుందన్నారు.నేటి యువత కూడా ఒకరిపై ఒకరు కోపతాపాలు లేకుండా.. కలిసికట్టుగా నడిచి ఒకరికొకరు సాయం చేసుకుంటూ జీవితంలో స్థిరపడాలని చెప్పారు.తిలక్ వర్మ మొన్న ఇండియా గెలిచిన టి.20 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడు. తన ఆటతో అదరగొట్టి కప్పు రావడంలో తన పాత్ర పోషించాడన్నారు.. తిలక్ వర్మ ఇదే సిద్దిపేట గ్రౌండ్ లో క్రికెట్ ఆడాడు. హైదరాబా ద్ నుంచి ఇక్కడికి వచ్చి మన సిద్దిపేట యువతతో మ్యాచ్ లో పాల్గొన్నాడని మన కళ్ళముందే ఈరోజు తిలకవర్మ ఏ స్థాయికి ఎదిగాడో మీరే ఆలోచించండని అదేవిదంగా ఒక ఆటో డ్రైవర్ కొడుకు మన హైదరాబాద్ కు చెందిన సిరాజ్ మన టీమ్ ఇండియాలో కీలక బౌలర్గా ఎదిగాడని చెప్పారు..కొన్ని ఏళ్లపాటు ఇండియాకు కెప్టెన్గా వ్యవహరించిన అజారుద్దీన్ సిద్దిపేట లో జరుగుతున్న కేసిఆర్ టోర్నమెంట్ను ఈ గ్రౌండ్ ని చూసి ఆశ్చర్యపోయారని, ఎక్కడ కూడా రాజీ పడకుండా ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంటు నిర్వహిస్తున్నామని చెప్పారు.. మహిళా రిజర్వేషన్ బిల్లు ఫెయిల్ అవుతే అందరం చాలా బాధ పడ్డం, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరిగి మహిళలు చట్ట సభల్లో రావాలనుకున్నాం, కానీ బిల్ ఫెయిల్ అయి బాధ అనిపించిందన్నారు. మగవాళ్లతో సమానంగా మహిళలు కూడా అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా క్రికెట్ ఆడుతున్నారు. అవలీలగా సిక్సులు, ఫోర్లు కొడుతూ సెంచరీలు చేస్తున్నారు. అందుకే మన సిద్దిపేట ప్రాంత అమ్మాయిలను ప్రోత్సహించడానికి.. వచ్చే సంవత్సరం కెసిఆర్ టోర్నమెంట్లో మహిళా జట్లను కూడా ఆహ్వానిస్తామని చెప్పారు.. కెసిఆర్ ఉమేన్స్ క్రికెట్ టోర్నీ ఏర్పాటు చేస్తాం.అన్నారు రన్నర్స్ కి 50వెల ప్రైజ్ మని బహుమతి ని, విన్నర్స్ కి లక్ష రూపాయల ప్రైజ్ మని బహుమతి ప్రధానము చేశారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన

# కళా ప్రపూర్ణుడు గజ్జెల రామచందర్





### పల్లె పల్లెకు తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేసిన ధీరుడు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కల్లేపల్లి సదానందం

**జవహర్‌నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** అణగారిన వర్గాల హక్కుల కోసం కాళ్లకు గజ్జెలు కట్టిన కళా ప్రపూర్ణుడు పల్లె పల్లెకు తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేసిన ధీరుడు జవహర్ నగర్ ముద్దుబిడ్డ మన గజ్జల రామచంద్ర మేనని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కల్లేపల్లి సదానందం పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ వాసి అయిన రామచందర్ కాళ్లకు గజ్జలు కట్టి భుజాన గొంగడి వేసుకుని గళం విప్పి ప్రతి పల్లె పల్లెకు తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచిన ఆయన అనగారిన వర్గాల హక్కుల కోసం జరిగే ఉద్యమ వేదికలపై పాటల ద్వారా విశేషమైన ప్రదర్శనలు పీడిత తాడిత ప్రజానికానికి సేవకులు అందించిన పాటల కళాకారుడు గజ్జల రామచందర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ చేతుల మీదుగా రవీంద్ర భారతిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి సదానందం తదితరులు ఆదివారం రామచందర్ ను ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్లేపల్లి సదానందం మాట్లాడుతూ గజ్జల రామచందర్ చిన్ననాటి నుండి కుల వివక్షతను దళితులపై దాడులు గుడిసె వాసులకు పట్టాల కోసం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వంటి అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు అని తెలిపారు. కాళ్లకు గజ్జలు కట్టి భుజాన గొంగడి వేసుకుని గళం విప్పి ప్రతి పల్లె పల్లెకు తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచిన ఆయన అనగారిన హక్కుల కోసం జరిగే ఉద్యమ వేదికలపై పాటల ద్వారా విశేషమైన ప్రదర్శనలు పీడిత తాడిత ప్రజానీకానికి సేవలు అందించాడన్నారు. రామచందర్ కు ఈ అవార్డు రావడం యావత్ కళారంగానికి దక్కిన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, గబ్బిలాల పేట వ్యవస్థాపకులు తురుగొండ రామన్న, బల్లి శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్ పుతాడి సాయి, కవి కానుగంటి వెంకటేష్, చింతల శ్రీనివాస్, భైరపాక బెంజిమెన్, పానుగంటి కుమార్, పల్లెర్ల వెంకటేష్, రాపాక రామ్ నరసయ్య, నల్ల ప్రభాకర్, రాజమౌళి, నరసింహ, చుక్క ఉప్పలయ్య, అంద శ్రీను, కొడిమాల శ్రీను, కందుల వసంత, మహేశ్వరి, మల్లేష్, రాళ్ల బండి సదానందం, బస్తీ ప్రజలకు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ రాయన్న కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**జవహర్‌నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్ రాయన్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నెంబర్: 252/2005) నూతన కార్యవర్గ సభ్యులను ఆదివారం కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు ప్రకటించారు. నూతన కార్యవర్గ వివరాల ను సభ్యులు వెల్లడించారు. నూతన అధ్యక్షుడిగాకె. ఉప్పలయ్య ప్రధాన కార్యదర్శిగా శాగంటి వెంకటేష్ కోశాధికారిగా దువాసి దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు తూర్పుగొండ రామన్న, ఆర్కే బాబు, వెంకటేష్ గౌడ్, మాడుగుల విజయ్ సలహాదారులు ఎం. ఆనంద్, పి. రమేష్ ఉపాధ్యక్షులు డి.కె. దేవేందర్, జి. రమేష్ సంయుక్త కార్యదర్శులు హరిబాబు, మహంకాళి వెంకటేష్, సంగి పరమేష్ రామచందర్, అంజయ్య, జాన్, దుర్గేష్, రాజ్ కుమార్, సిహెచ్ రాములు, కుమార్ గౌడ్, నాగరాజు గౌడ్, రామస్వామి, రాజు, శీను, కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కె. ఉప్పలయ్య మాట్లాడుతూ.. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు, డ్రైనేజీ తాగునీటి సమస్యల పరిష్కారానికి కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. కాలనీ వాసులందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులను కాలనీ వాసులు అభినందించారు.

# మూల మలుపులు మృత్యు కుహరాలు

**ప్రధాన రహదారిపై ములమలుపు**
**పక్కనే పెద్ద వ్యవసాయ బావి**
**రెండు నెలల క్రితం ఇద్దరు దుర్మరణం**
**ప్రమాదాలు జరుగుతున్నా**
**పట్టని అధికారులు**

**కమలాపూర్ ఏప్రిల్ 19 (నినాదం):** మండలంలోని రహదారులపై మూల మలుపులు ఉన్నా వాటి దగ్గర కనీసం హెచ్చరిక బోర్డులు లేఖ పోవడంతో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గత రెండు నెలల క్రితం హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారి లక్ష్మీపూర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. సంఘటన జరిగిన కుడి పక్కకు పెద్ద వ్యవసాయ బావి ఉన్నది. సంఘటన జరిగిన తరువాత పోలీస్, రవాణా,రోడ్డుభవనాల శాఖ అధికారులు అడావుడి చేశారు తప్ప నేటికి కనీసం అక్కడ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి సంగతి ఇలా ఉంటే సింగిల్ రోడ్డుల పరిస్థితి గుంతలు పడి మూల మలుపుల వద్ద ఏపుగా పెరిగిన చెట్లు ముళ్ళ పొదలు ఉండనే ఉన్నాయి. గూడూరు నుండి వంగపల్లికి వెళ్లే దారిలో ఇదే పరిస్థితి. కమలాపూర్ క్రాస్ నుండి కన్నూరు వెళ్లే దారిలో మూల మలుపులు గుంతల రోడ్డు రోడ్డుకు ఇరువైపులా చెట్లు కనీసం ఎదురుగా వాహనాలు వస్తే అగుపడని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహన దారులు ఏ మూల మలుపు వద్ద ఎదురుగా ఏ వాహనం వస్తుందో ఏ ప్రమాదం మంచు కొస్తుందో అని బయపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులపై మూల మలుపులవద్ద, ముళ్ళ పొదలు, చెట్లు తొలగించి,రోడ్డు పక్కన బావులను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.



## మండల కాంగ్రెస్ పార్టీకి శంకర్ నాయక్ మృతి తీరనిలోటు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 19(నినాదం):** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందిన కురియతండ గ్రామపంచాయతిలో ధనావత్ శంకర్ నాయక్ . పార్థివదేహానికి నివాళి అర్పించి,పాడే మోసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ , మాజీ మీజ శ్రీమతి భారతి రాగ్యనాయక్ ,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టి బాబు నాయక్,దామరచర్ల మండల మాజీ ఎంపీపీ నందిని రవితేజ నాయక్, కురియతండా సర్పంచ్ ధనావత్ లక్ష్మీబలరాం నాయక్ ,ఉపసర్పంచ్ హుస్సేన్ నాయక్ గారు,కేతావత్ బాల నాయక్ (కేతావత్ తండా),మాజీ సర్పంచులు సూర్య నాయక్ ,బద్య నాయక్ ,రామచంద్ నాయక్,శంకర్ నాయక్ వార్డు మెంబర్స్ మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు అభిమానులు నివాళులు అర్పించడం జరిగింది.

**దళిత ఉద్యమంలో పాల్గొన్నందుకు**

# గౌరవం దక్కింది

**దళిత రత్న అవార్డు గ్రహీత మిద్దె వెంకటేశ్వర్లు**



**హుజూర్నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** 35 సంవత్సరాలుగా దళిత ఉద్యమంలో పాల్గొన్నందుకు నేటికి అపార గౌరవం దక్కిందని దళిత రత్న అవార్డు గ్రహీత విద్యా వెంకటేశ్వర్లు తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు. అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాచవారిగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి మిద్దె.వెంకటేశ్వర్లు మాదిగ(మాజీ సర్పంచ్) ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నారు,తాను చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం చాలా సంతోషం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా మిద్దె.వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ,ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతబాబు మాదిగ , జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ , దళిత మేధావి నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య ,హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రావూరి విజయ్ భాస్కర్ మాదిగ ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పిడమర్తి.నారాయణ , జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కస్తాల సైదులు మాదిగ ,టౌన్ అధ్యక్షులు రెడపంగు.రాము, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల.రవిమాదిగ ,మరియు జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం



**సిద్దిపేట ఏప్రిల్ 19(నినాదం):** కె వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి గ్రామము లో నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయం కోసం రూ.70000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఉపసర్పంచ్ ,గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, ఏప్రిల్ 19(నినాదం):** భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి లో సోమవారం నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతులు, మహిళలు, యువత,కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు కరుణాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మేడిగడ్డను సందర్శించి ప్రాజెక్టులోని లోపాలను ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు. నస్తూరుపల్లిలో జరిగే బహిరంగ సభకు సుమారు లక్ష మంది హాజరవుతారని అంచనా వేశారు. సభలో రైతు భరోసా రెండవ విడత నిధులను సభ వేదికగా సీఎం విడుదల చేసి నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి చేరుతుండడాన్ని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా విష ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ కి రూ. 35 వేల కోట్ల అంచనాలతో ప్రారంభించిన పనులను డిజైన్ మార్చి దాదాపు లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. జిల్లాలో ప్రాజెక్టు నిర్మించినప్పటికీ భూపాలపల్లికి ఒక్క చుక్క నీరు అందలేదని ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా చేశారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ వద్ద భూమి సడలిన స్వభావం ఉన్నప్పటికీ నిర్మాణం చేపట్టడం అవివేకం అన్నారు. సీఎం మేడిగడ్డ పర్యటనలో గత ప్రభుత్వం అవినీతి బయటపడుతుందనే భయంతో బిఆర్ఎస్ బురద చల్లే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రైతన్నకి న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు దాట్ల శ్రీనివాస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**హుజూర్నగర్, ఏప్రిల్ 19 (నినాదం) :** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన గడ్డం గురవయ్య తండ్రి మల్లయ్య వయస్సు 80 సంవత్సరాలు గత ఐదు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. ఆ తీవ్రత వేడిమి తట్టుకోలేక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వేడిమికి తట్టుకోలేక పోయిన గడ్డం గురవయ్య తీవ్ర అస్తవ్యస్థకు గురై తుది శ్వాస విడిచారు.

## జనగణన సర్వే బృందానికి శిక్షణ



**మునగాల, ఏప్రిల్ 18లి(నినాదం):** 2026, 2027 సంవత్సరంలో రెండు దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన సర్వే సందర్భంగా నేడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల వ్యాప్తంగా జనగణన సర్వే నిర్వహించనున్న సర్వే బృందానికి నేటి నుండి ఆరు రోజులు రోజుల పాటు నిర్వహించనున్నశిక్షణా కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ సరిత నేడు ప్రారంభించారు, దీనిలో భాగంగా మొదటి విడత శిక్షణ శిబిరానికి నేడు 45 మంది హాజరు కాగా, రెండవ విడత శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభం కానున్నదని, రెండవ విడత శిక్షణా శిబిరానికి 44 మంది హాజరుకానున్నారని తహసిల్దార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామారావు, శిక్షణ (ట్రైనర్స్) ఎన్ కోటేశ్వరరావు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎం.పేటలో చలివేంద్రం ప్రారంభం



**మునగాల ,ఏప్రిల్ 19, (నినాదం):** మునగాల మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్ఎం పేట గ్రామంలో ఆదివారం మానవతా సేవకు నిలువెత్తు నిదర్శనంగా చలివేంద్రం ప్రారంభమైంది. కీర్తిశేషులు రాయల వెంకట నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి అది ఎప్పుడు కట్టారు కుమారుడు రాయల సతీష్,సాయికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వెన్నెపల్లి వీరబాబు రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జాతీయ రహదారి వెంట ప్రయాణించే వాహనదారులు, బాటసారులు తీవ్రమైన దాహార్తితో ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ చలివేంద్రం వారికి ఎంతో ఉపశమనాన్ని అందించనుంది. ప్రత్యేకంగా శుభ్రమైన తాగునీరు, చల్లని నీరు అందించే విధంగా సదుపాయాలు కల్పించడం విశేషం.ఈ సందర్భంగా వేనేపల్లి వీరబాబు మాట్లాడుతూ, రాయల వెంకట నాగేశ్వరావు స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు చేపట్టిన ఈసేవాకార్యక్రమం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజానికి సేవ చేయాలనే తపనతో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. అదేవిధంగా రాయల కుటుంబ సభ్యులు కూడా మాట్లాడుతూ, తమ తండ్రి సేవాభావాన్ని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవి కాలమంతా నిరంతరంగా చల్లని తాగునీరు అందించేలా చలివేంద్రాన్ని నిర్వహిస్తామని చెప్పారు. గ్రామస్తులు మాట్లాడుతూ, రహదారి పక్కన ఇలాంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇది పెద్ద ఉపశమనంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా అక్కడ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు లక్య నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎస్ ఎం పేట వార్డుసభ్యులు రాయల సాయికుమార్, మాజీ వార్డు సభ్యులుకోలా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,బెల్లంకొండ రామారావు, మొక్క నాగరాజు, కోలా నరసయ్య, మందపల్లి నారాయణరావు, మేడం రాజు, రాయల వెంకట నరసమ్మ, లొడంగి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## భారత పద్మశాలీల నిత్య అన్నదాన సత్రంలో 30న అన్నదానం



**హుజూర్‌నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** మట్టపల్లిలో ఈనెల 30వ తారీకు రాత్రి జరగబోయేటటువంటి శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ భక్త మార్కండేయ అఖిల భారత పద్మశాలిల నిత్య అన్నదాన సత్రం నందు కళ్యాణానికి వచ్చే భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సత్రం అధ్యక్షులు చిన్నం వీరమల్లు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రధాన కార్యదర్శి కొంగర నరసింహారావు కోశాధికారి గోనె అంకయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ పిండిపోలు రామచంద్రయ్య గౌరవ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ నామని కుమార్ స్వామి ఉపాధ్యక్షులు ప్రచార కార్యదర్శి గోలి వెంకటేశ్వర్లు గోలి కోటేశ్వరరావు చిలుకూరి ఉపేందర్ సలహాదారులు జల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం) :** స్నేహం అనేది ఓ మధురమైనదని మరపురానిదని రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పటేల్ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2002- 2004 సంవత్సరం సీఈసీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు .మనస్సులు కలవాలని ఏర్పాటు చేసుకునే సమ్మేళనమే ఆత్మీయ సమ్మేళనమని అన్నారు। ఎన్నెన్నో జ్ఞాపకాలు సరదాలు సంతోషాలు కలహాలు కలయిక ఈ ఆత్మీయ సమ్మేళనం భాగమని పేర్కొన్నారు నేడు మనం ఎక్కడ ఉన్నా పూర్వాన్ని మర్చిపోలేము అని బాల్యం అనేది ఓ మధురానుభూతిని గుర్తు చేశారు. బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే సమాజంలో మేలుకోవాలని నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు పట్టుదలతో చదివిన ప్రతి ఒక్కరూ నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. 22 సంవత్సరాల తర్వాత స్నేహితులు కలవడంతో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడిపారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కే వెంకన్న, బి గౌతమ్, నున్న యాదగిరి, పి. శంకర్, మధు, యూసఫ్, సత్య స్వామి, , ఉపేందర్, రాము, శ్రీను ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాదగిరి, గంగరాజు సంపత్ ,నాగార్జున, సురేష్ తవిటి సురేష్, రవీందర్, లింగయ్య ,డి కృష్ణ, విజయలక్ష్మి, సంధ్య, జ్యోతి ,రేణుక, మనీ, రామకృష్ణ, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం





**బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125- గాజుల రామారం డివిజన్ గ్రామ సాయి కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, భూ గర్భ డ్రైనేజీ పనులను అభివృద్ధి పరచాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా ప్రతీ కాలనీలల్లో మౌళిక వసతులను అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో సాయి గ్రామం కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు వినోద్ కుమార్ రామావత్, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ ఆలే, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఉదయం వేకువ జామున కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడం నాకు ఎంతో ఆనందం, అదృష్టంగా భావిస్తున్నానని, స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలి, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని శ్రీ వెంకటేశ్వర వివరించారు.

# జగద్గిరిగుట్టలో శేఖర్ యాదవ్ బస్తీబాట

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం) :** జగద్గిరి నగర్‌లో బస్తీ అధ్యక్షులు జగన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో స్థానిక బస్తీ వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మంజీరా వాటర్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బోర్ బావులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన శేఖర్ యాదవ్, ఈ విషయాన్ని స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రేణుక, బాలమణి, రాజేష్ ప్రసాద్, సుధాకర్, రాజు, నేత రెడ్డప్ప, రమేష్, సత్యనారాయణ, సోము, యాదయ్య గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు భూముల పరిరక్షణే ధ్యేయం

**కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్**



**జవహర్‌నగర్, ఏప్రిల్ 19 (నినాదం):** సర్కారు భూముల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నామని కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. జవహర్ నగర్ లోని చెన్నాపురం సమీపంలోని సర్వే నెంబర్ 646 లో1.18 ఎకరాల ప్రభుత్వ భూమికి తాసిల్దార్ రాజేష్ ఆధ్వర్యం లో ఆదివారం సత్యనారాయణ సమక్షంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పేదలు ప్రభుత్వ భూములను కొని మోసపోవద్దని అక్రమంగా పేపర్ లేఅవుట్ లపై ప్లాట్లు చేసి విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నజరు పెట్టామని అన్నారు. సర్కారు భూములను ప్రజా అవసరాలకు వినియోగం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పోలీసులు పాల్గొన్నారు.

# ఏపీసీసీ ప్రోటోకాల్, కో-ఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్‌గా కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (నినాదం):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ గా హెచ్ వేణుగోపాల్ రావు ను, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డిని రాష్ట్ర ప్రోటోకాల్ కో - ఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ గా . నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలతో మమేకమై ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని బొంగునూరి కిషోర్ రెడ్డి పత్రికా ప్రకటనలు వివరించారు.

## దివ్యాంగ బాలికలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం



**అమరచింత, ఏప్రిల్ 19 (నినాదం):** అమరచింత మునిపాలిటీ కేంద్రంలో దివ్యాంగులైన బాలికలకు సక్షమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం సక్షమ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగింది. సక్షమ్ దివ్యాంగుల కోసము వారి అభివృద్ధి కోసం పనిచేసే ఒక సంస్థ. కుట్టు మిషన్ నేర్చుకోవడానికి ఎనిమిది మంది దివ్యాంగులు ముందుకు రావడం జరిగినది, శిక్షణ నేర్పించడానికి ఒక శిక్షకురాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సక్షమ్ రాష్ట్ర అధ్యక్షులు దయాకర్ సక్షం అఖిల భారతీయ కార్యదర్శి చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర సక్షం సంరక్షకులు డాక్టర్ వేద ప్రకాష్ సెక్రటరీ విక్రమ్ వనపర్తి జిల్లా సంయోజక్ సాక రమేష్ సక్షం గద్వాల జిల్లా సంయోజక్ శ్రీ సాయి కిరణ్ సక్షం నారాయణపేట జిల్లా సంయోజక్ శ్రీ రాఘవేంద్ర కుట్టు మిషన్ శిక్షకురాలు శాఖ బిందు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

**జవహర్‌నగర్ అడ్మిన్ ఎస్సై రామునాయక్**



**జవహర్ నగర్, ఏప్రిల్ 19(నినాదం):** బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయమని జవహర్ నగర్ అడ్మిన్ ఎస్సై రామునాయక్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ఫైరింగ్ కట్ట ప్రధాన రహదారి సమీపంలో శ్రీరామదండు కమిటీ ఆధ్వర్యంలోఆదివారం ఎస్సై రామునాయక్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సైరామునాయక్ మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరిగిందని, ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదండు కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కళ్లెం రెడ్డి పల్లిని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తా

**పంచాయతీ సమస్యలు పరిష్కరిస్తానన్న మంత్రి**

**కళ్లెం రెడ్డి పల్లెలో పర్యటించిన మంత్రి అడ్లూరి**



**ధర్మారం: ఏప్రిల్ 19 (నినాదం):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలకులు కళ్లెం రెడ్డిపల్లి వైపు కన్నెత్తి చూడలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలం లోని కమ్మర్ ఖాన్ పేట పంచాయతీ పరిధిలోని కళ్లెం రెడ్డి పల్లెలోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ రోజు కళ్లెం రెడ్డిపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టి తీసుకువెళ్లారు. సమస్యలపై స్పందించిన మంత్రి గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని కరెంట్ సమస్యను పెద్దపల్లి, కరీంనగర్ రెండు జిల్లాల విద్యుత్ అధికారులు కలిసి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామంలో కొత్త రేషన్ రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మూడు పంచాయతీల పరిధిలో ఉన్న కళ్లెం రెడ్డి పల్లి ని ఒకే గ్రామ పంచాయతీగా చేసి స్వయం పాలన చేసుకునే విధంగా కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు గత ప్రభుత్వంలో కల్లెం రెడ్డి పల్లెను ఎవరు పట్టించుకోలేదని రానున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లో ని ప్రజాపాలనలో కళ్లెం రెడ్డి పల్లి సమస్యలను పరిష్కరించి గ్రామస్తులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి వర్ధంతి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్, పెద్దపల్లి మాజీ ఎ మ్మెల్యే, దివంగత నేత గీట్ల ముకుంద రెడ్డి 12వ వర్ధంతి ని సుల్తానాబాద్ లో ఈరోజు ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడు తూ, పెద్దపల్లి నియోజ కవర్గ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజలకు ముకుంద రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అ న్నారు. సుల్తానాబాద్ పట్టణం పై కూడా ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్న సందర్భంలో రక్షితమంచినీటి పథకాన్ని మం జూరు చేయించి ప్రజల దాహార్తిని తీర్చారని చె ప్పారు. ఆయన ఆశయాల సాధన కోసం అంద రూ పాటుపడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మోబిన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ప ల్లా సురేష్, పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిల ర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు దాతలపై ఉండాలి

**వేద పండితులు చిలుమోజు వీరాచార్యులు**

**-దాతలకు అమ్మవారి కుంకుమ, ప్రసాదం అందజేత**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** అమ్మవారి ఆశీస్సులు దాతలపై ఉండాలని పురో హితుడు వేద పండితులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీ రాచార్యులు ఆశీర్వదించారు. ఆదివారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలో పట్టణ విశ్వబ్రా హ్మణ కార్పెంటర్ అసోసియన్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీశ్రీ కల్వల మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవములు జరిగిన సందర్భంలో అమ్మవారికి భక్తితో కానుక లు సమర్పించుకున్న దాతలకు పురోహితులు వేద పండితులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యు లు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. దాతలు గౌరవాధ్యక్షులు, పూసాల ఆంజనేయులు, అధ్య క్షులు దాసోహం వెంకటేశ్వర్లు, శ్రీమంతుల సంప త్, జూపాక కుమారస్వామి, పూసాల సత్యనా రాయణ, శ్రీమంతుల సదానందం, వెల్డి గోపాల్, వెల్డి సదానందం,బాలయ్య, శివకుమార్, ప్రసాద్ సెట్, శ్రీనివాస్, అనిల్ కుమార్, సంతోష్ కుమార్, చంద్రసేన చారి లకు అమ్మవారి కుంకు మ, స్వీట్లు, పంపిణీ చేసి పాల్గొన్న సభ్యులందరికీ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మానించి న సభ్యులందరు వేద పండితులు పురోహితు లు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరాచార్యులు కి ఘనంగా స న్మానించి సత్కరించినారు పురోహితులు వారికి ఆశీర్వచనాన్ని అందించినారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి



**మంథని ఏప్రిల్ 19 (నినాదం):** ఆర్టీసీ కార్మికు సంఘాలతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కోరారు. ఆదివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని, ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమ్మె కార్మికుల హక్కు అని, దానిని నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం విడనాడాలని అన్నారు .విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగన్న,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్ , కార్మిక సంఘం నాయకులు సర్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే దంపతుల ఆశయ సాధనకు పునరంకితం కావాలి

**-మాలీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్**



**కాగజ్ నగర్ ఏప్రిల్ 19(నినాదం):** చింతలమానేపల్లి మండలంలో గ్రామ గ్రామాన మాలీ సంఘం కమిటీల నియామకం తెలంగాణ మాలీలను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలి అని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్న మహా త్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రి బాయి పూలే దంపతుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్ పిలుపునిచ్చారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో మాలీ సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది.

**గ్రామ గ్రామాన నూతన కమిటీలు**

మండలంలోని బాబాసాగర్, బాలాజీ అను కోడా, డబ్బా, ధరంపల్లి, బారేగుడ తదితర గ్రామాల్లో నీకోడే సందీప్ సమక్షంలో నూతన అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా హాజరైన గుర్లే శ్రీనివాస్, నూత నంగా ఎన్నికైన ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**పూలే దంపతుల స్ఫూర్తితో పోరాటం**

ఈ సందర్భంగా గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే బడు గు, బలహీన వర్గాల హక్కుల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది మంది ప్ర జల కోసం ఆత్మస్థైర్యాన్ని నింపిన పూలే దంపతుల అడుగుజాడల్లో నడవ డమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొ న్నారు. ప్రధానంగా మాలీల చిర కాల వాంఛ అయిన ఎస్టీ హోదాపై ఆయన గళమెత్తారు. 2017లో నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా తెలంగా ణలోని మాలీలకు ఎస్ టీ హోదా కల్పి స్తామని తీర్మానం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు స్పం దించి మాలీలను వెంటనే ఎస్టీ జాబితా లో చేర్చాలి అని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ప్రతి గ్రామం లోనూ మాలీ సంఘం మరియు మాలీ యువజన సంఘాలను పటిష్టం చేయా లని, కులస్తులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కు ల సాధన కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం నాయ కులు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పసికందుపై వీధి కుక్క దాడి

**తీవ్ర గాయాలలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**బాలుడికి సర్జరీ చికిత్స ఆపరేషన్ సక్సెస్**



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 19(నినాదం):** మండల కేంద్రంలోని ఏదో ఒక గ్రామంలో వీధి కుక్కలు మనుషులపై తీవ్రంగా దాడి చేస్తూ గాయపరుస్తూ ఉన్నాయి. అందుగుల పల్లి గ్రామానికి చెందిన వ,1 సంవత్సరం పసికంధా బాలుడి పై వీధి కుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆ బాబును వాళ్ళ తండ్రి దండ్రులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించిన పిల్లల డాక్టర్లు ఆ బాలుడికి చికిత్స నిర్వహించారు. పిల్లల వైద్యులు ఏ. ఆర్.వి. ఇంజక్షన్ తో పాటు ఖరీదైన ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేపించి ఆదివారం రోజున రోజు కుక్క దాడిలో గాయపడిన పసికంధకు తగిన జాగ్రత్తలు తీసుకొని, శస్త్ర చికిత్స నిర్వహించి ఆ బాలుడి కి ఆపరేషన్ నిర్వహించి పూర్తి ఉపశమనం కలిగించారు. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న డా. కుమారస్వామి, జనరల్ సర్జన్, డా. రామం, అనస్థీషియా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు, సర్జరీ ఆపరేషన్ చేసి పసికంధ ప్రాణాలను కాపాడినందుకు వారి తల్లిదండ్రులు వైద్య బృందానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ఎక్కిన మురుగు

**బేకరీ యజమాని పై చర్యలు తీసుకోవాలి**

**మంచిర్యాల, ఏప్రిల్ 19(నినాదం):** నస్పూర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అవుట్ లెట్ బేకరీ నుంచి నిత్యం మురుగు నీరు జాతీయ రహదారిపై పారుతుంది. దీంతో జాతీయ రహదారి దుర్గంధ భరితంగా మారింది. జాతీయ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. వాహనదారులు, ప్రయాణికులు మురుగునీటి నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తుంది. నిత్యం దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బేకరి నుంచి మురుగునీరు బయటకు రాకుండా యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## 20లోగా దరఖాస్తులు

**మేనేజ్మెంట్ లేఖలు సమర్పించిన**

**వారి పేర్లు తొలి జాబితాలో పరిశీలన**

**డి.పి.ఆర్.ఓ జగన్**

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్-19(నినాదం):** ఏప్రిల్ 20 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించి, దరఖాస్తులతో పాటు సంబంధిత ఒరిజినల్ మేనేజ్మెంట్ లేఖలను డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో అందజేసిన మీడియా ప్రతినిధుల పేర్లు మొదటి జాబితా కొరకు పరిశీలన చేసి కమిటీ ఆమోదం మేరకు అక్రెడిటేషన్ లు మంజూరు చేయనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న అక్రెడిటేషన్ కాలపరిమితి ఏప్రిల్ 30తో ముగియనున్నందున నూతన అక్రెడిటేషన్ లు జారీ చేయవలసి ఉన్నదని,మీడియా ప్రతినిధుల అక్రెడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,ఏప్రిల్ 20 లోగా వచ్చిన పేర్లను మొదటి జాబితాలో, తదుపరి వచ్చే దరఖాస్తులు, మేనేజ్మెంట్ లేఖలను రెండవ విడతలో పరిశీలించ నున్నట్లు తెలిపారు. జిరాక్స్ లేదా కలర్ జిరాక్స్ మేనేజ్మెంట్ లేఖలను పరిగణలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అర్హత గల మీడియా ప్రతినిధులు సూచించిన మార్గదర్శకాలను అనుసరించి దరఖాస్తులు సమర్పించాలని డీ.పీ.ఆర్.ఓ,జగన్ ఆ ప్రకటనలో కోరారు.

# సేవే ధర్మం... అయ్యప్ప సేవలో కొత్త అధ్యాయం!

**అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహణ**

**నూతన కమిటీ ఎంపిక**





**గోదావరిఖని ఏప్రిల్ 19 (నినాదం):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా జనరల్ బాడీ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సభ గౌరవ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ట్రస్ట్ సభ్యులు భేతి తిరుమలరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయ్యప్ప సేవే లక్ష్యం -- సేవా కార్యక్రమాలపై దృష్టి సభలో అతిథులు మాట్లాడుతూ, అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి సేవా కార్యక్రమాలను విస్తరించిందని తెలిపారు. "అయ్యప్ప సేవే పరమావధి" అన్న లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. భక్తులందరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శబరి మల అన్నదానా నికి సహకారం కోరిన నాయ కులు శబరిమలలో జరిగే అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ముం దుకు రావాలని, అయ్యప్ప సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నేతలు కోరారు. సేవా భావంతో పనిచేసే కొత్త కమిటీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ ఎన్నిక బాధ్యతల పంపిణీ ఎన్నికల అబ్జర్వర్గా భాస్కర రాజేశం పర్యవేక్షణలో నూతన కమిటీని ప్రకటించారు. **ముఖ్య పదవులు:** జిల్లా అధ్యక్షుడు: అబ్బ గంగాధర్ ఉపాధ్యక్షులు: పరస రామ స్వా మి, మారం బిక్షపతి జనరల్ సెక్రటరీ: కలవేని సర్వేష్ గౌరవ అధ్యక్షుడు: వామన్ శర్మ పీఆర్ఓ: దినేష్ వడ్డేపల్లి జాయింట్ సెక్రటరీలు: తిరుమల చారి, పేగడ శ్రీనివాస్ వాలంటరీ కమాండెంట్: కొమర వెల్లి రాకేష్ ఖజాంచి: కోటరాజు,కార్యవర్గ సభ్యులు: బయ్యపు ప్రభంజన్ రెడ్డి, జక్కుల సతీష్, పిల్లి సంపత్, నాగండ్ల రవికుమార్, సిద్ధ రాధాకృష్ణ, చల్లా రవీందర్ రెడ్డి, భూతం రాజేష్, జనగామ తిరుపతి, కెక్కర్ల లింగయ్యా తదితరులను ఎంపిక చేశారు. విజయవంతమైన సమావేశం. అయ్యప్ప స్వామి భక్తులు, సభ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామాయణాన్ని అపహాస్యం చేసిన ప్రకాష్ రాజ్ పై చర్యలు తీసుకోవాలి




**సుల్తానాబాద్, ఏప్రిల్ 19(నినాదం):** పురాతన పవిత్ర రామాయణాన్ని అపహస్యం చే సిన సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై చర్యలు తీసు కో వాలని మండలబిజెపిఅధ్యక్షుడు కందుల శ్రీనివా స్ బిజెపి నాయకులతో కలిసి స్థానిక పోలీస్ స్టేష న్ లో ఆదివారం ఎస్సై చంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అతి పవిత్రంగా భావించే పురాతన రామాయణం గు రించి అపహస్యం చేసిన ప్రకాష్ రాజు పై కఠిన చ ర్యలు తీసుకోవాలని, ఆయనకు హిందూ ధర్మం పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యా దర్శి కొల్లూరు సంతోష్ కుమార్,మేకల కిరణ్, చిట్ట వేణి సదయ్య, ఆగండ్ల శంకర్ తదితరులు పాల్గొ న్నారు.

## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి



**మంథని, ఏప్రిల్ 19( నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ద్వారా రైతులకు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయబడతాయని, భరోసా నిధుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రైతు భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్య నేతలు, ఉన్నత అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# రైతులు ఆందోళన వద్దు.. చివరి గింజ వరకు కొనుగోలు

**మంత్రి కృషితో వేగంగా ధాన్యం కొనుగోళ్లు**

**మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న**



**మంథని ఏప్రిల్ 19 (నినాదం)** అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం, రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావి కంటి వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ పతి భనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, రైతులుశీలం సత్య నారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి,బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష



నిర్మల్ ప్రతినిధి,కుంటాల : ఏప్రిల్ 19 (నినాదం): నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ బి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ దర్శనం భోజన్న గారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్ష జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించి, పరీక్షా గదుల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంత చిత్తంతో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని వారిని అభినందించారు.?అనంతరం పరీక్షా కేంద్రం వెలుపల వేచి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో వారు మాట్లాడారు. ఆదర్శ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్యా సౌకర్యాలను పిల్లలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షా ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతోందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు.



## దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు



**మంచిర్యాల, ఏప్రిల్ 19(నినాదం):** ప్రజల దాహార్తి తీర్చడానికి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలి వేంద్రాలు ఏర్పాటు చేశామని మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలివాడ, ఓవర్ బ్రిడ్జ్ , ఫ్లడ్ కాలనీ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీరు అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు చలివేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య కార్పొరేటర్లు శ్రీనివాస్, బండారి సుధాకర్ కో- ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్టీసీ కార్మికుల గొంతు కోస్తున్న ప్రభుత్వం

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను పూర్తిగా గాలికి వదిలేసిందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర రాంచందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి మూడు ఏళ్లు సమీపిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ సంస్థను అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఎన్నికల ప్రచారంలో ప్రతి నియోజకవర్గంలో గొంతెత్తి చాటిన విలీన ప్రక్రియ, జీతాల పెంపు వంటి వాగ్దానాలు నేడు గాలిలో దీపంలా మారాయని మండిపడ్డారు. గతంలో ప్రతి సభలోనూ ఆర్టీసీ కార్మికుల కష్టాలను చూసి చలించిపోతున్నానని, వారిని ప్రభుత్వంలో కలిపి ఆదుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, పదవి చేపట్టాక కనీసం ఆర్టీసీ అనే మాటను కూడా ఉచ్చరించకపోవడం శోచనీయమన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, సంస్థను నిర్వీర్యం చేస్తున్న పాలకుల తీరుపై ఆయన విరుచుకుపడ్డారు. సంస్థలో కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం విపరీతంగా పెరిగిందని ఆయన ఆరోపించారు. నిత్యం పదుల సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నా, ఆ ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్న వారితోనే వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం 8 గంటలు చేయాల్సిన పనిని బలవంతంగా 14 గంటల పాటు చేయిస్తూ, డబుల్ డ్యూటీలతో కార్మికుల రక్తం తాగుతున్నారని దుయ్యబట్టారు.

## ఓపెన్ టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

**కాగజ్ నగర్ ఏప్రిల్ 19(నినాదం ):** కాగజ్ నగర్ మండల వ్యాప్తంగా ఏప్రిల్ 20 ప్రారంభం కానున్న ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిలో మొత్తం 549 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు కేంద్రాల వారీగా వివరాలు జడ్పీ హెచ్ ఎస్ బాయ్స్ ?విద్యార్థుల సంఖ్య 203 మంది.

# కృష్ణా జలాలతో ఈ ప్రాంత రైతుల పాదాలు తడుపుతాం

**రాష్ట్ర మంత్రి వాకిటి.శ్రీహరి**

**మక్తల్-పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంలో కనుకుర్తి రిజర్వాయర్ పనులకు రాష్ట్ర మంత్రి శంకుస్థాపన**




**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 19, (నినాదం):** నారాయణ పేట జిల్లా దామర్ గిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామ శివారులో ఆదివారం నాడు మక్తల్--నారాయణపేట--కొడంగల్ సాగు తాగునీటి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేయనున్న కానుకుర్తి రిజర్వాయర్ పనులకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,మాజీ డీసీసీ అధ్యక్షులు నియోజ కవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి కలిసి ఘనంగా భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చి రైతులను వంచించిందని, కనీసం మొదటి దశ కూడా పూర్తి చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని తీవ్రంగా విమర్శించారు. మన ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండటంతోనే మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టుకు రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల కంటే అధిక ప్రాధాన్యత లభిస్తున్నదని, ఈ ప్రాంత రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మనకు లభించడం అదృష్టకరమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమంపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం, దేశంలో ఎక్కడా లేని విధంగా భూములు కోల్పోయిన రైతులకు భూమి విలువ కంటే తొమ్మిదింతలు అధికంగా,ఎకరాకు సుమారు ?20 లక్షల వరకు నష్టపరిహారం అందించడం విశేషమని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏ ప్రాజెక్టులోనూ ఇలాంటి ఉదారమైన పరిహారం ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు.

**కుంభం శివకుమార్ రెడ్డి పట్టుదలతోనే...**

ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో కుంభం శివకుమార్ రెడ్డి చేసిన కృషిని మంత్రి ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన ఒక భగీరథ మహర్షి లా మారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి,రాత్రింబవళ్లు శ్రమించి ఈ పనులను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఎకరాకు 20 లక్షలు ఇప్పించడంలో శివకుమార్ రెడ్డి ప్రత్యేక పాత్ర వహించారని ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంతానికి నీళ్లు రావాలని కోరుకుంటున్నారని, రాబోయే 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని, రైతుల ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కానుకుర్తి,లోకుర్తి,మల్ రెడ్డి పల్లి,దామర్ గిద్ద గ్రామల సర్పంచ్ లు,స్థానిక ప్రజా ప్రతినిధులు,బాల్ రెడ్డి, ఇదప్ప,శరణ్ నాయక్,కనికి రెడ్డి,పేట నాయకులు పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,సరఫ్ నాగరాజు, కాంత్ కుమార్,పోషల్ రాజేష్, మనోహర్ గౌడ్,కౌన్సిలర్ లు రాజేష్ ఘూట్, గొల్ల రవి,వెంకటేష్ గౌడ్, పవన్, మాజీద్, రవి గౌడ్, రాజు వివిధ పార్టీల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తమిళనాడు ఎన్నికల విధులకు నిర్మల్ హోంగార్డులు

పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 (నినాదం):** తమిళనాడు రాష్ట్రంలో ఈ నెల 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు విధులకు నిర్మల్ జిల్లా నుండి 28 మంది హోం గార్డులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ హోం గార్డుల బృందంతో సమావేశమై వారికి పలు కీలక సూచనలు చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన బాధ్యతలను నిర్వర్తించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను చాటాలని ఆమె కోరారు. ముఖ్యంగా విధుల్లో సమయపాలన పాటిస్తూ, నిబద్ధతతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. వేసవి తీవ్రతను మరియు సుదూర ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని, సిబ్బంది ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా మెడికల్ కిట్లను అందజేశారు. ఈ కిట్లలో అత్యవసర మందులు మరియు ప్రాథమిక చికిత్స సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. హోం గార్డులు తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూనే ఎన్నికల విధులను విజయవంతంగా పూర్తి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ఆర్.ఐలు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రామకృష్ణ మరియు ఆర్.ఎస్.ఐలు పాల్గొన్నారు.

# మాదిగలకు 11శాతం రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి**



**ఖమ్మం ప్రతినిధి , ఏప్రిల్ 19 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటెడ్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నా రు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11% వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతు న్నామన్నారు.
మధిర మా మాదిగల ఆత్మ గౌరవంటిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్ మధిర మా మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణనచేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాన న్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటా యించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతు న్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటపుర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ




**మహాదేవపూర్ ఏప్రిల్ 19, (నినాదం):** నేడు కాళేశ్వర దేవస్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరి శెట్టి సంకీర్త్ లు ఐ ఎస్ డబ్ల్యూ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలకు వైద్యులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అంతేకాకుండా సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట దేవస్థాన , పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

N NADAM CINEMA

# ఆ కుర్ర హీరో చేతికి చేరిన ఎన్టీఆర్ ప్రాజెక్ట్



టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరైన జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పలు సినిమాలతో ఎంతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. తాజాగా తారక్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఆ విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. టాలీవుడ్ యువ దర్శకుడు శౌర్యువ్ 'హాయ్ నాన్న' చిత్రంతో దర్శకుడిగా తన కెరీర్‌ను ప్రారంభించాడు. ఈ సినిమాలో నాని హీరోగా నటించగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా కనిపించింది. అద్భుతమైన భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా విడుదలైన తర్వాత శౌర్యువ్ ఒక కథను సిద్ధం చేసి దానిని జూనియర్ ఎన్టీఆర్‌కు వినిపించినట్లు సమాచారం. ఆ స్టోరీపై ఎన్టీఆర్ చాలా ఆసక్తి చూపించినప్పటికీ, ఆయనకు ఉన్న ఇతర కమిట్‌మెంట్‌ల కారణంగా ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. దీంతో కొంతకాలం పాటు వేచి చూసిన శౌర్యువ్, చివరకు అదే కథను ఇటీవల విజయ్ దేవరకొండకు వినిపించగా, ఆయన దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా శౌర్యువ్-విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ఇలా జూనియర్ ఎన్టీఆర్ చేయాల్సిన ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల కుదరక అది విజయ్ దేవరకొండకు దక్కిందనే వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక శౌర్యువ్-విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో రూపొందనున్న ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయగా, అది విభిన్నంగా ఉండడంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

# క్లాస్ అండ్ ఎలిగెంట్ లుక్‌తో సమంత సందడి



మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ఏ మాయ చేసావే చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయి, మొదటి సినిమాతోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ఇమేజ్‌ను సంపాదించుకుంది. ఆ తర్వాత ఎంతోమంది టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించి తిరుగులేని స్థాయిలో తన కెరీర్‌ను కొనసాగించింది. తెలుగులో మాత్రమే కాకుండా ఈ బ్యూటీ తమిళంలో కూడా స్టార్ హీరోయిన్ స్టేటస్‌ను అనుభవించింది. ఇప్పటికీ కూడా సమంత ఇదే జోష్‌లో ముందుకు సాగుతోంది. కెరీర్ అద్భుతమైన దశలో ఉన్న సమయంలోనే ఈ బ్యూటీ టాలీవుడ్ యువ నటుడు నాగ చైతన్యను ప్రేమించి వివాహం చేసుకుంది. కొంతకాలం పాటు వీరి దాంపత్య జీవితం బాగానే సాగింది. కానీ ఆ తర్వాత వీరు పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకొని విడిపోయారు. అనంతరం ఈమె దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకుంది. ప్రస్తుతం వివాహ జీవితం ఎంతో ఆనందంగా ముందుకు సాగుతుంది. హీరోయిన్గా ఎంతో గొప్ప గుర్తింపును సాధించిన ఈమె, కొంతకాలం క్రితం నిర్మాతగా కూడా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ మా ఇంటి మహాలక్ష్మి అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఈ మూవీని మరికొంత కాలంలోనే విడుదల చేయనున్నారు. తాజాగా ఈ బ్యూటీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో కొన్ని ఫోటోలు పోస్ట్ చేసింది. అందులో ఈమె పింక్ కలర్ శారీ కట్టుకొని, గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, చెవులకు ఇయర్ రింగ్స్, చేతులకు గాజులు ధరించి, చేతిలో పువ్వు పట్టుకొని అందంగా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ఇక ఈమె నుదిటిన బొట్టు, మెడలో నెక్లెస్ ఈమె అందాన్ని మరింతగా పెంచాయి.

నిధి అగర్వాల్‌కు సూపర్ ఛాన్స్..

# ఆ ముద్ర చెరిపేస్తుందా?



విజయాలు పెద్దగా లేకపోయినా మంచి క్రేజ్ సంపాదించుకున్న యువ నటీమణుల్లో నిధి అగర్వాల్ ఒకరు. ఈమె 'సవ్యసాచి' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ సినిమా ఫెయిల్ అయినప్పటికీ, నిధి అగర్వాల్‌కు మాత్రం మంచి గుర్తింపు లభించింది. ఇప్పటివరకు ఈమె పలు చిత్రాల్లో నటించినప్పటికీ, 'ఇస్మార్ట్ శంకర్' సినిమాను మినహాయిస్తే పెద్దగా విజయాలు దక్కలేదు. తాజాగా ఈ హీరోయిన్ నటించిన 'రాజా సాబ్' చిత్రం భారీ అంచనాల నడుమ ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ సినిమా కూడా ఈ ముద్దుగుమ్మకు నిరాశనే మిగిల్చింది. ఈమె నటించిన సినిమాలు వరుసగా ఫెయిల్ అవుతుండడంతో కొంతమంది నిధి అగర్వాల్‌కు 'ఐరన్ లెగ్' అనే ముద్రను కూడా వేశారు. ఇక ఆ ముద్రను చెరిపేసే అవకాశం ఈ నటికి వచ్చిందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో త్వరలో ఓ సినిమా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో నిధి అగర్వాల్‌ను హీరోయిన్‌గా తీసుకోవాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇప్పటివరకు రవితేజ-గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోయే నాలుగో చిత్రం కూడా విజయం సాధిస్తే నిధి అగర్వాల్‌కు ఉన్న 'ఐరన్ లెగ్' ఇమేజ్ 'గోల్డెన్ లెగ్'గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సాధ్యం కాదన్నదాన్ని చేసి చూపెట్టిన 'ధురంధర్: ది రివెంజ్'




పోయిన సంవత్సరం చివర్లో విడుదలై పెను సంచలనం సృష్టించిన చిత్రాలలో ధురంధర్ ఒకటి. ఈ మూవీ మొదటి భాగం అద్భుతమైన విజయాన్ని సాధించడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమా సీక్వెల్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అలా భారీ అంచనాల నడుమ విడుదలైన ధురంధర్: ది రివెంజ్ చిత్రానికి కూడా బ్లాక్‌బస్టర్ టాక్ లభించింది. దాంతో ఈ సినిమాకు వేగంగా వందల కోట్ల కలెక్షన్లు వచ్చాయి. ఈ చిత్రం కలెక్షన్ల విషయంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తుందని ట్రేడ్ పండితులు మొదట అంచనా వేశారు. ఆ తర్వాత కొంతకాలం ఈ సినిమా కలెక్షన్లు కాస్త తగ్గుముఖం పట్టాయి. దాంతో పుష్ప: ది రూల్ మూవీ కలెక్షన్లను ఈ చిత్రం దాటడం కష్టమే అని కొంతమంది భావించారు. కానీ తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఇప్పటికే పుష్ప పార్ట్-2 లైఫ్‌టైమ్ వసూళ్లను దాటేసినట్లు తెలుస్తోంది. కలెక్షన్ల విషయంలో ధురంధర్: ది రివెంజ్ కంటే ముందు వరుసలో బాహుబలి 2: ది కన్క్లూజన్ రూ. 1789 కోట్లు, అలాగే దంగల్ రూ. 2070 కోట్ల వసూళ్లతో ముందున్నాయి. మరి ఈ రెండు చిత్రాలలో దేనినైనా ధురంధర్: ది రివెంజ్ దాటేస్తుందా లేదా అనేది ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తిగా మారింది. ప్రస్తుతం కూడా ఈ చిత్రానికి డీసెంట్ కలెక్షన్లు వస్తున్నాయి. దాంతో మరికొన్ని రోజులు ఈ మూవీకి మంచి వసూళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇకపోతే ఈ చిత్రంలో రణవీర్ సింగ్ హీరోగా నటించగా ఆదిత్య ధర్ దర్శకత్వం వహించారు.

# సబ్‌స్క్రిప్షన్ పెట్టింది అందుకే..

## ఫైనల్లీ క్లారిటీ ఇచ్చిన అనన్య నాగళ్ల



వెండితెర, బుల్లితెర అని సంబంధం లేకుండా.. డబ్బులు సంపాదించే దిశలో కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు కొందరు నటీమణులు. ఇందుకోసం సోషల్ మీడియాలో కొత్త రూటు ఎంచుకున్నారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సాగుతున్న ఈ కొత్త తరహా 'సబ్‌స్క్రిప్షన్' ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. తాజాగా ఈ దందాలో యంగ్ హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా చేరిన విషయం తెలిసిందే. యాంకర్ విష్ణు ప్రియ సబ్‌స్క్రిప్షన్ ఇష్యూపై చర్చలు జరుగుతున్న క్రమంలోనే అనన్య కూడా అదే దారి ఎంచుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే అసలు తాను సబ్‌స్క్రిప్షన్ ఎందుకు పెట్టిందో చెప్పుకొచ్చింది. తాజాగా సబ్‌స్క్రిప్షన్ ఎందుకు స్టార్ట్ చేసిందో తెలుపుతూ ఓ వీడియో షేర్ చేసింది. ఈ మేరకు సబ్‌స్క్రిప్షన్ చానెల్‌లో పెట్టిన మెడిటేషన్ వీడియోను షేర్ చేస్తూ.. 'నిజానికి నేను ఈ సబ్‌స్క్రిప్షన్ పెట్టినప్పుడు ఏమనుకున్నా అంటే.. రెగ్యులర్‌గా మీతో కాంటాక్ట్‌లో ఉండాలి, కనెక్ట్ అవ్వాలి అని. మీతో నేను, అలాగే మనం అందరం కలిసి గ్రో అవ్వాలి అంటే.. నాకు లైఫ్‌లో యూజ్‌ఫుల్ అయిన ఎక్స్‌పీరియన్స్, ప్రాక్టీస్ చేసిన డైలీ రొటీన్స్ మీతో షేర్ చేయాలి, అండ్ మీ దగ్గర నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవాలి అని నేను అనుకున్నాను. అలాగే సొసైటీకి మంత్లీ ఎంతోకొంత హెల్ప్ చేద్దాం అనేది నా ముఖ్యమైన ఉద్దేశం. 15 డేస్ నుంచి నాకు బాగోలేదు. అందుకే మీతో మాట్లాడలేకపోయాను. ఇప్పుడు షేర్ చేసిన మెడిటేషన్ వీడియో కూడా నా డైలీ రొటీన్‌లో ఒక చిన్న పార్ట్' అని చెప్పుకొచ్చింది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787